పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

## జగ్గంపేట నియోజకవర్గం సమస్యలపై దృష్టి పెట్టాలి

- ఉప ముఖ్యమంత్రి పవన్ కు విన్నవించిన ఎమ్మెల్యే నెహ్రూ

**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 2 :** జగ్గంపేట నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ విన్నవించారు. కాకినాడ కలెక్టరేట్ లో మంగళవారం కాకినాడ జిల్లా ఎమ్మెల్యేలు, ఉన్నతస్థాయి అధికారులతో జిల్లాలో సమస్యలపై సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ నియోజవర్గంలో ఇరిగేషన్ సమస్యలపై వివరించారు. ముఖ్యంగా తాళ్లూరు లిఫ్ట్ మరమ్మతులు పూర్తిస్థాయిలో చేసి మెట్ట ప్రాంత రైతులను ఆదుకోవాలన్నారు. నియోజవర్గంలో అధ్వానంగా ఉన్న రోడ్లన్నీ పూర్తి చేయించాలని ఎమ్మెల్యే నెహ్రూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కోరారు. ఏలేరు ఆధునీకరణ పై ఇరువురు చర్చించుకున్నారు.



నియోజవర్గంలో అనేక సమస్యలు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి దృష్టికి తీసుకెళ్లారు.

## రెండు గ్రామాల మధ్య తేలని సరిహద్దుల ఆస్తి పంపకాలు.





**ఆలమూరు, పెన్ పవర్, జూలై 02:** ఆలమూరు మండలం చొప్పెల్ల, చెముడులంక గ్రామాల మధ్య గత మూడు దశాబ్దాలుగా జరుగుతున్న సరిహద్దుల ఆస్తి పంపకాల తగువు నేటికీ కొలిక్కి రాలేదు. 1995వ సంవత్సరంలో చొప్పెల్ల గ్రామపంచాయతీ నుండి చెముడులంక గ్రామ పంచాయతీగా ఏర్పడగా అప్పటి జిల్లా కలెక్టర్ 1 నుండి 74వ సర్వే నెంబర్ వరకు గల ఆస్తులను చెముడులంక పంచాయతీకి, 75 నుండి చివరి సర్వే నెంబర్ వరకు చొప్పెల్ల పంచాయతీకి విభజించగా... చొప్పెల్లకు చెందిన ప్రభుత్వ కార్యాలయాలు ముఖ్య ప్రదేశాలతో పాటు 15 వందల మంది ప్రజలు చెముడులంక పంచాయతీకి విలీనం అవ్వడంతో ఈ విభజనతో చొప్పెల్ల గ్రామానికి అన్యాయం జరుగుతుందని, 1 నుండి 27 సర్వే నెంబరు వరకు గల ఆస్తులను మాత్రమే చెముడులంకకు కలపాలంటూ అప్పటి చొప్పెల్ల గ్రామ సర్పంచ్ దంగేటి పెద్ద సత్యనారాయణ హైకోర్టును ఆశ్రయించగా కోర్టు వారి ఆదేశాల మేరకు అప్పటినుండి ఈ విభజన తాత్కాలికంగా బ్రేక్ పడింది. 2023లో చెముడులంక ప్రస్తుత సర్పంచ్ తమ్మన శ్రీనివాసు 1995లో కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలంటూ హైకోర్టును ఆశ్రయించగా దీనిపై మంగళవారం ఆలమూరు తాసిల్దార్ కార్యాలయంలో కొత్తపేట ఆర్డిఓ ఆర్ వి వి సత్యనారాయణ, డిఎల్పిఓ ఏ రాజు, ఆలమూరు తాసిల్దార్ రాజ్ కుమార్, చొప్పెల్ల సర్పంచ్ దంగేటి చంద్రకళ, చెముడులంక సర్పంచ్ తమ్మన శ్రీనివాసుతో పాటు ఇరు గ్రామాల ముఖ్య పెద్దలతో చర్చించగా అవి విఫలం కావడంతో, ఇరు గ్రామాలలో క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం హద్దులను పరిశీలించారు. అనంతరం చొప్పెల్ల పంచాయితీ కార్యాలయంలో ఇరు గ్రామాల పెద్దలతో మరల చర్చలు జరిపారు. ప్రస్తుతం ఇరు గ్రామాల మధ్య ఎలా కొనసాగుతుందో అలాగే కొనసాగాలని చొప్పెల్ల గ్రామానికి చెందిన పలువురు నాయకులు అధికారులు దృష్టికి తీసుకువెళ్లారు. కాగా 74 వరకు గల సర్వే నెంబర్లలో శాశ్వత కట్టడాలు ఉంటే వాటిని చొప్పళ్ళ పంచాయతీకి కేటాయించి కేవలం పంట భూములు మాత్రమే చెముడులంక పంచాయతీకి అప్పగించాలని, మా పంచాయతీకి ఎటువంటి ఆదాయ వనరులు లేవని పంట భూములు పై వచ్చే వనరులతోనే గ్రామాన్ని అభివృద్ధి చేసుకుంటామని సర్పంచ్ తమ్మన కోరారు. దీనిపై లోతుగా అధ్యయనం చేసి త్వరలోనే ఇరు గ్రామ పెద్దలతో మరల చర్చలు జరుపుతామని అధికారులు వెల్లడించారు. ఈ చర్చల్లో ఇరు గ్రామాల సర్పంచులతో పాటు మెర్ల గోపాలస్వామి, ఆకుల రామకృష్ణ, దేంగేటి బాపనయ్య, నైనాల శ్రీరామ చంద్రమూర్తి, తమ్మన గోపాలకృష్ణ, దొండపాటి చంటి, మాజీ సర్పంచ్ బి వీర వెంకట్రావు, దొండపాటి శ్రీను, మోటూరి సురేష్, తమ్మన హరి, బల్ల హరికృష్ణ సుంకర కామరాజు, తోరాటి దుర్గారావు, రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# నష్ట పరిహారం ఇవ్వకుండా పొమ్మంటే...

# ఎక్కడికి పోయేది...

## తాళ్లూరు ముంపు గ్రామస్తులతో సబ్ కలెక్టర్ సమావేశం







**దేవీపట్నం,పెన్ పవర్,జులై2:** పోలవరం ప్రాజెక్టు కారణంగా సర్వం కోల్పోయాం.కటిక చీకట్లో బతుకుతున్నాం.వరద నీటిలో కాలక్షేపం చేస్తున్నాం. పరిహారం ఇవ్వకుండా పొమ్మంటే ఎక్కడికి పోయేది అంటూ ముంపు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.తమకు రావాల్సిన నష్టపరిహారం అందిస్తే కచ్చితంగా బయటికి వచ్చేస్తామని స్పష్టంగా చెప్పారు.దేవీపట్నం మండలంలో తాళ్లూరు గ్రామస్తులు ఇప్పటికీ గోదావరి నది ఒడ్డున పాత గ్రామంలోని నివాసం ఉంటున్నారు.గత సంవత్సరం వరదల సమయంలోనూ గ్రామాన్ని గోదావరి వరద నీరు ముంచెత్తినప్పుడు పసి పిల్లలతో సమీపంలోని కొండపై తలదాచుకున్నారు.ఈ గ్రామస్తులకు ప్రభుత్వం ద్వారా రావలసిన పోలవరం ప్రాజెక్టు ప్యాకేజీ ఇప్పటికీ రాలేదు.నష్ట పరిహారం రాకపోవడం వల్లే అక్కడే ఉండిపోయారు. మంగళవారం రంపచోడవరం సబ్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్, దేవీపట్నం తాసిల్దార్ చలపతిరావు,డిప్యూటీ తహసీల్దార్ రామకృష్ణ మరి కొంతమంది అధికారులు గోదావరి నదిలో బోట్ల పై తాళ్లూరు గ్రామానికి వెళ్లారు. ముంపు బాధితులతో మాట్లాడారు. పోలవరం ప్రాజెక్టు కారణంగా రావలసిన నష్టపరిహారం విషయంలో పై స్థాయి అధికారులకు చెప్పడంతో పాటు, ప్రభుత్వానికి వివరాలు పంపిస్తామని అధికారులు సూచించారు.మళ్లీ గోదావరి వరద పెరిగే పరిస్థితి ఉన్న నేపథ్యంలో మీరంతా ఇబ్బందులు పడకుండా బయటకు రావాలని కోరారు. ప్రాజెక్టు కారణంగా నష్టపోయిన తమ కుటుంబాలకు పూర్తి పరిహారం ఇవ్వాలని ముంపు బాధితుల కోరారు. తమకు అందాల్సిన పరిహారం పూర్తిస్థాయిలో అందిస్తే గ్రామాన్ని ఖాళీ చేసి వచ్చేస్తామని ప్రజలు తెలిపారు.ఎటువంటి నష్టపరిహారం రాకుండా, ఏ ఆధారం లేకుండా గ్రామాన్ని ఖాళీ చేసి వచ్చి బయట బతకడం చాలా కష్టంగా ఉంటుందని ఆవేదనను వ్యక్తం చేశారు.తమ బాధను అర్థం తమకు రావలసిన పరిహారాన్ని వెంటనే ఇప్పించాలని గ్రామస్తులు కోరారు.

## ఇకపై విద్యుత్ బిల్లులన్నీ ఏపీ ఈపీడీసీఎల్ యాప్, వెబ్సైట్ ద్వారానే

**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 2 :** ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) వినియోగదారులు విద్యుత్ బిల్లులను ఏపీఈపీడీసీఎల్ వెబ్సైట్, మొబైల్ యాప్ ద్వారా చెల్లించవచ్చని జగ్గంపేట విద్యుత్ శాఖ అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్ బి ఐ మార్గదర్శకాలను అనుసరించి ఇక మీదట ఫోన్ పే, జీ పే, పేటిఎం మరియు ఇతర యూపీఐ యాప్స్ నందు విద్యుత్ బిల్లులు చెల్లించేటప్పుడు ఏపీఈపీడీసీఎల్ పేరు కనిపించదన్నారు. కనుక వినియోగదారులు సంస్థ మొబైల్ యాప్ ఈస్టన్

-4 లో

## స్థానిక సంస్థలను ఆర్థికంగా బలోపేతం చేసి గ్రామీణ పాలనా వ్యవస్థను చక్కదిద్దుతాం



- ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ వెల్లడి.

**కాకినాడ.పెన్ పవర్ జులై 2 :** మంగళవారం ఉదయం కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలులో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయిరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, పర్యావరణం, అడవులు, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ తాను నిర్వహిస్తున్న ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఆయనతో పాటు జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి, కాకినాడ ఎంపి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యేలు నిమ్మకాయల చినరాజప్ప, వనమాడి వెంకటేశ్వరరావు,పంతం వెంకటేశ్వరరావు,జ్యోతుల వెంకట అప్పారావు,వరుపుల సత్యప్రభ, జడ్పి చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు,జిల్లా ఎస్పి ఎస్.సతీష్ కుమార్ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి సమీక్షను ప్రారంభించి, ఆయా శాఖల వారీగా బడ్జెట్ కేటాయింపులు, చేపట్టిన పనులు, వాటిని పూర్తిచేసేందుకు అవసరమైన నిధులను వివరించాలని అధికారులను కోరారు. తొలుత చేపట్టిన జిల్లా పరిషత్ సమీక్షలో జడ్పి సిఈఓ ఎ.శ్రీరామచంద్ర మూర్తి ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిషత్, మండల పరిషత్ ల జనరల్ ఫండ్, 15వ ఆర్థిక సంఘం నిధులు వాటితో చేపట్టిన పనులను ఉపముఖ్యమంత్రికి వివరించారు. 203 కోట్లు జడ్పి సాధారణ నిధులతో 472 పనులు చేపట్టగా 121 కోట్ల వ్యయంతో 281 పనులు పూర్తయ్యాయని, మిగిలిన 191 పనులకు 91.77 కోట్లు నిధులు అవసరముందని తెలిపారు.అలాగే కాకినాడ జిల్లా పరిధి మండల పరిషత్ లలో 4.39 కోట్ల సాధారణ నిధులతో 269 పనులు చేపట్టి 2.35 కోట్ల వ్యయంతో 233 పనులు పూర్తయ్యాయని, మిగిలిన 31 పనులు పూర్తి చేసేందుకు 85.45 లక్షల నిధులు అవసరమని తెలియజేశారు. ఈ పనులు జిల్లా అంతటా జరిగాయా, లేక కొన్ని మండలల్లోనే జరిగాయా అనే అంశంపై నివేదిక సమర్పించాలని ఉపముఖ్యమంత్రి కోరారు. సమీక్షలో జడ్పి, ఎంపిపిలలో చేపట్టిన పనుల్లో ఎక్కవ రోడ్లు, డ్రెయిన్లు, బిల్డింగ్ పనులే ఉన్నయని, త్రాగునీరు, పారిశుద్యం కోసం నిర్ధేశించిన టైఅప్ నిధులను అందుకు వాడకుండా,నిర్మాణ పనులకు మళ్లించడం వల్ల ఆవాసాల్లో డయేరియా వంటి సమస్యలు ఎదురైయ్యాయని ఆయన పేర్కొన్నారు.అలాగే 2019 -2021 కాలానికి ఏపి మినరల్ డవలెప్ కార్పొరేషన్ జిల్లాలో వసూలు చేసిన

-4 లో

## హెూంమంత్రి అనిత, రాష్ట్ర అధ్యక్షులు పల్లా ను కలిసిన "పిల్లి" దంపతులు

**కాకినాడ.పెన్ పవర్ జులై 2:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హెూంశాఖ మంత్రి వంగలపూడి అనిత, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రావును విశాఖపట్నం లోని వారి కార్యాలయాల్లో కాకినాడ రూరల్ నియోజక వర్గ కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి దంపతులు వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.జరిగిన ఎన్నికల్లో రూరల్ కూటమి అభ్యర్థి గెలుపుపై ఇరువురు "పిల్లి" దంపతులను అభినందించారు. ఈ సందర్భంగా పిల్లి దంపతులు మాట్లాడుతూ దాదాపు ఐదు సంవత్సరాలుగా తెదేపా శ్రేణులు, ప్రజలు వివిధ ఇబ్బందులు పడ్డారని ప్రస్తుతం పార్టీ అధికారంలోకి రావటానికి కృషి చేసిన కార్యకర్తలను గుర్తించాలని కోరామన్నారు. హెూంమంత్రి అనిత, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ను కలిసిన వారిలో తాతపూడి రామ కృష్ణ, కొమిరిశెట్టి నరసింగారావు, మద్దూరి స్వామి, ఎలగా లోవరాజు ,కాళ్ళ శ్రీనివాస్, బొజ్జా సాంబశివరావు,ఏడుకొండలు,సతీష్, బాదం వరలక్ష్మి తదితరులు ఉన్నారు.





# స్థానిక సంస్థలను ఆర్థికంగా బలోపేతం చేసి గ్రామీణ పాలనా వ్యవస్థను చక్కదిద్దుతాం



- 3 పేజి తరువాయి

ఇసుక సీనరేజి సుమారు 101 కోట్ల మొత్తాన్ని, 16.41 కోట్ల జిల్లాపరిషత్, మండల పరిషత్, పంచాయితీలకు జమచేయక పోవడం వల్ల స్థానిక సంస్థలు అభివృద్ధి, నిర్వహణ పనులకు అవసరమైన నిధులు కోల్పోయాన్నారు. జిల్లాలో 1 జడ్పిటిసి,13 యంపిటిసి స్థానాలకు ఎన్నికలు జరుగవలసి ఉందని జిల్లా కలెక్టర్ మంత్రికి తెలిపారు. ఆర్డబ్ల్యూఎస్ సమీక్షలో జిల్లాలోని 385 గ్రామపంచాయితీల్లోని 667 ఆవాసాల్లో 3384 హాండ్ పంపులు, 20 సిపిడబ్ల్యూ స్కీములు, 551 పిడబ్ల్యూఎస్ స్కీములు, 214 ఎంపిడబ్ల్యూఎస్ స్కీములు నిర్వహణలో ఉన్నాయని ఆ శాఖ ఎస్ఈ ఎన్.వి.వి.సత్యన్నారాయణ మంత్రికి వివరించారు. సిపిడబ్లయూ స్కీముల నిర్వహణకు ఏడాదికి 16.83 కోట్లు నిధులు అవసరమని తెలిపారు, అలాగే పాతబడిన స్కీముల్లో పరికరాల మార్పుకు 5.93 కోట్లు, పిల్టర్ సాండ్ మార్చేందుకు 6 కోట్లు నిధులు కావలన్నారు. జల్ జీవన్ మిషన్ క్రింద జిల్లాలో 408 కోట్ల నిధులతో చేపట్టిన 874 పనుల ద్వారా 3.89 లక్షల ఇంటింటి కుళాయి కనెక్షన్లు ఏర్పాటు లక్ష్యానిగాను గత ఏప్రియల్ మాసాంతానికి 3.15 లక్షలు (81 శాతం) కనెక్షన్లు కల్పన పూర్తయిందన్నారు. జల్ జీవన్ మిషన్ క్రింద 1650 కోట్ల అంచనాతో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని 12 నియోజక వర్గాల పరిధిలో 32 మండలాలకు నీరందించేందుకు ప్రతిపాదించి మెగా సంస్థకు అప్పగించిన వాటర్ గ్రిడ్ పథకం, హెడ్ వర్క్స్ కొరకు అవసరమైన 14 ఎకరాల భూసేకరణ పూర్తి కాకపోవడం వల్ల పనులు ముందుకు సాగలేదని మంత్రికి వివరించారు. పిఠాపురం నియోజక వర్గంలో త్రాగనీటి సరఫరా సమీక్షలో పిఠాపురం సిపిడబ్ల్యూ స్కీము క్రింద పిఠాపురం-రాపర్తి మధ్య హైవే అభివృద్ధి పనుల వల్ల పైపులైన్లు దెబ్బతిన్నందున 17 ఆవాసాలకు నీటి సరఫరాలో ఎదురైన సమస్యను, యు.కొత్తపల్లి మండలంలో నాగులాపల్లి సిపిడబ్ల్యూ స్కీముకు కొత్తకూటమి పంచాయితీలో 20 ఎకరాల మైనర్ ఇరిగేషన్ టాంక్ నీటిని అగ్మెంట్ చేయాల్సిన అవసరాన్ని ఎస్ఈ మంత్రికి వివరించారు.

గ్రామపంచాయితీల నిర్వహణ సమీక్షలో పంచాయితీలు సేకరించుకున్న జనరల్ ఫండ్ నిధులు సిబ్బంది జీతాలకే సరిపోవనందున, వాటికి త్రాగునీటి సరఫరా, వీధి దీపాలు, పారిశుద్య నిర్వహణకు తగిన ఆదాయ వనరులు ఉండటంలేదని, అందువలన 15వ ఆర్థిక సంఘం నిధులను ఇందుకు మళ్లించడం జరిగిందని డిపిఓ భారతీ సౌజన్య మంత్రికి తెలిపారు. జిల్లాలో 10 గ్రామపంచాయితీలను మున్సిపాలిటీలలో విలీనానికి ప్రతిపాదించనందున వాటికి ఎన్నికలు జరుగలేదను జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ తెలిపారు.

అటవీ శాఖ సమీక్షలో జిల్లాలో 565 చకిమీ విస్తీర్ణంలో 18.68 శాతం భూభాగంలో అడవులు ఉన్నాయని, ఏలేశ్వరం మండలంలో టెరిటోరియల్ అడవులు, తాళ్లరేవు మండలంలో మడ అడవులు ఉన్నాయని, వనాల అభివృద్ధికి ఈ సంవత్సరం 9.92 కోట్లు నిధులు కేటాయింపు జారీ అయిందని డిఎఫ్ఓ ఎస్.భరణి మంత్రికి తెలిపారు. మడ అడవుల పరిరక్షణ, ఎకోటూరింజం, నగరవనాలు అభివృద్ధి, అరుదైన జీవజాతుల పరిరక్షణ కు చేపట్టిన చర్యలను వివరించారు. వనాలు, జీవజాతుల పరిక్షణలో స్థానిక ప్రజలను భాగస్వాములను చేయాలని ఉపముఖ్యమంత్రి సూచించారు. అలాగే పర్యావరణంపై ప్రభావం లేకుంకడా హెూప్ ఐలాండ్ ను ఎకో-టూరిస్ట్ ఆకర్షణగా అభివృద్ధికి ప్రతిపాదించాలన్నారు. శాస్త్ర సాంకేతిక శాఖ సమీక్షలో రాజమండ్రిలో ఏర్పాటు చేసిన విజ్ఞాన కేంద్రాన్ని త్వరలో ప్రారంభానికి సిద్ధం చేయాలని ఎపి స్టేట్ సైన్స్ అండ్ టెక్నాలజీ కౌన్సిస్ మెంబర్ సెక్రటరీ డా.వై.అపర్ణను ఉపముఖ్యమంత్రి కోరారు. గ్రామీణ విద్యార్థులలో సైంటిఫిక్ టెంపర్ ను ప్రోత్సహించాలే ఈ కేంద్రాన్ని తీర్చిదిద్దాలన్నారు. అలాగే నన్నయ యూనివర్సిటీ పరిధి కళాశాలల్లో వైజ్ఞానిక జిజ్ఞాస కలిగిన విద్యార్థులను పర్యావరణ మార్పుల దుష్ప్రభావాలు, వాటి నివారణపై పరిశోధనకు ప్రోత్సహించాలని యూనివర్సిటీ ప్రతినిధి డా.విజయనిర్మలను కోరారు.పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సమీక్షలో పర్యావరణ కాలుష్య నియంత్రణలో రాష్ట్రాన్ని దేశంలో తలమానికంగా నిలపాలన్నదే తమ లక్ష్యమని ఉపముఖ్యమంత్రి తెలిపారు. రాబోయే తరాలకు మంచి పర్యావరణాన్ని అందించాల్సి బాధ్యత అందరిపై ఉందన్నారు. పరిశ్రమలకు ఈజ్ ఆఫ్ డూయింగ్ వాతావరణం కల్పించాల్సిన అవసరం ఉన్నా, పర్యావరణానికి విఘాతం లేకుండా ఈ సౌలభ్యాలను అందించాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో కాలుష్యకారకమైన పరిశ్రమలపై సమీక్షిస్తూ, కాలుష్య నివారణ నిబంధనలను ఉల్లఘింస్తున్న వీరభద్రా ఎక్స్ పోర్ట్స్ సంస్థపై తీసుకున్న చర్యల వివరాల నివేదిక సమర్పించాలని పిసిబి ఈఈ సందీప్ రెడ్డిని ఆదేశించారు. పర్యావరణానికి చేటు చేస్తున్న కోనకార్పస్ మొక్కల పెంపకాని విడనాడేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.కార్యక్రమంలో కాకినాడ ఎంపి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో ప్రసాద్ పథకం క్రింద పర్యాటక ప్రోజెక్టు, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్ అండ్ టెక్నాలజీ ఏర్పాటుకు ప్రధానమంత్రిని కోరామని, అందుకు ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కాకినాడ నగరాభివృద్ధికి ఆగిపోయిన స్మార్ట్ సిటీ పనులను మరల ప్రారంభించాలని, నగరంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారనికి ఏటిమెగ వద్ద ఉప్పుటేరుపై నిర్మాణానికి గతంలో శంకుస్థాపన చేసిన బ్రిడ్జి పనులను తిరిగి చేపట్టాలని కోరారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్ రామ్ సుందర్ రెడ్డి, డిఆర్ఓ డా.డి.తిప్పేనాయక్, డ్వామాపిడి ఎ.వెంకటలక్ష్మి, డిఆర్డిఏ పిడి కె.శ్రీరమణి, ఇరిగేషన్ ఎస్ జి.శ్రీనివాస్, కాకినాడ కమీషర్ జె.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇకపై విద్యుత్ బిల్లులన్నీ ఏపీ ఈపీడీసీఎల్ యాప్, వెబ్సైట్ ద్వారానే

- 3 పేజి తరువాయి

పవర్ ని గూగుల్ ప్లే స్టోర్ నుంచి డౌన్లోడ్ చేసికొనిగాని లేదా సంస్థ వెబ్సైటు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యూ.ఏపీఈస్ట్రన్ పవర్.కామ్ నుంచి గాని బిల్లులు చెల్లించవచ్చని తెలిపారు. ఏపీఈపీడీసీఎల్ మొబైల్ యాప్ లో గాని లేదా సంస్థ వెబ్సైటులోగాని బిల్లులు చెల్లించేటప్పుడు వినియోగదారులు తమ ఫోన్ పే, జీ పే, పే టిఎం మరియు ఇతర యూపీఐ యాప్స్ తో పాటు డెబిట్, క్రెడిట్, నెట్ బ్యాంకింగ్, వాలెట్స్, కాష్ కార్డ్స్ కూడా వాడుకోవచ్చని వినియోగదారులకు విజ్ఞప్తి చేసారు.

# అన్న మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం...



**అనపర్తి,పెన్ పవర్,జూలై 2.** అవ్వా తాతలకు పింఛన్ పెంచి పెద్దకొడుకుల ఆదుకుంటానని మాట ఇచ్చిన చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం అన్న మాటను నిలబెట్టుకుంటూ వయోవృద్ధులకు 4000 వికలాంగులకు 6000 చొప్పున పింఛన్లు పెంచుతూ పంపిణీ చేయడం గర్వించదగ్గ విషయమని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. అనపర్తి మండలం రామవరం లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పింఛన్ల పంపిణీలో పార్టీలు, వర్గాలు, వర్ణాల వివక్షత లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛను అందాలని చంద్రబాబు నాయుడు తీసుకున్న విధానాన్ని అక్షరాల అమలు చేసామన్నారు. నిన్నటి వరకు వైయస్సార్ పార్టీ తరపున గ్రామాలలో చక్రాలు తిప్పిన, పెద్ద మనుషులుగా చలామణి అయిన వ్యక్తులకు కూడా పింఛన్లు అందజేశామన్నారు. బలబద్రపురం గ్రామంలో వైయస్సార్ పార్టీ తరపున పెద్దరికం చేసిన వడ్డీల వెంకటరెడ్డి అనే పెద్ద మనిషికి 7000 పింఛను అందజేశామని, అదే గ్రామంలోని వెంకటరెడ్డి అనే నాయకునికి ఆ గ్రామ సర్పంచ్ కూడా పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అనపర్తి మండలం రామవరం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ భర్త గొలుగూరి గోవిందరెడ్డికి కూడా పింఛను అందజేసినట్లు రామకృష్ణారెడ్డి తెలిపారు. నియోజకవర్గంలో 40,769 పింఛన్లు ఉన్నాయని దీనికి సంబంధించి 27 కోట్లు 19 లక్షల రూపాయలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. పంపిణీ ప్రారంభించిన 24 గంటల్లోనే 99 శాతం పింఛన్లను పంపిణీ చేయడం ద్వారా 26 లక్షల 88 వేల రూపాయలు లబ్దిదారులకు అందజేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలుగా ఇచ్చిన వాగ్దానాలన్నీ ఒక్కటి ఒక్కటిగా అమలు చేయడానికి సిద్ధంగా ఉందన్నారు ఇప్పటికే చంద్రబాబునాయుడు ప్రభుత్వం రోడ్లు తాగు సాగునీరు వ్యవస్థలను మెరుగుపరచడం కోసం తీవ్రంగా కృషి చేస్తుందన్నారు. సమావేశంలో ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పోతంబట్టు కాలనీ కాలుష్య నీటిపై స్పందించిన మునిసిపల్ ఇంజనీరింగ్ అధికారులు.



**చిత్తూరు జూలై 2 పెన్ పవర్ న్యూస్ :** చిత్తూరు నగర మునిసిపల్ పరిధి లోని ఇరువారం సమీపంలో ని పోతం బట్టు కాలనీ నీటి కాలుస్యాన్ని అరికట్టాలని కోరుతూ నిన్నటి రోజు సోమవారం కలెక్టర్ కు ఇచ్చిన వినతి పత్రం పై మున్సిపల్ ఇంజనీరింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తో బాటు డి.ఇ. ప్రసాద్, ఏ.ఇ. లోకేష్, వార్డ్ సచివాలయం ఇంచార్జ్ కార్యదర్శి సౌర్య తో బాటు స్థానిక కార్పొరేటర్ అశోక్, అభివృద్ధి వేదిక కార్యదర్శి చైతన్య లు కలసి ఈ రోజు మంగళవారం పోతం బట్టు కాలనీ ని సందర్శించి కాలనీ లో వస్తున్న కలుషిత రంగు నీళ్లు పై విచారించి పై అధికారులు కు నివేదిక ఇస్తామని హామీ ఇచ్చి వెళ్లారు. నీటి కాలుష్యాన్ని వెంటనే నివారించాలని అధికారులు ను చైతన్య కోరారు.

## పుట్టి చనిపోయిన పసికందుకు అంత్య క్రియలు చేసిన అమ్మఒడి ట్రస్టు బృందం





**యాదమరి, జులై 02 పెన్ పవర్ న్యూస్ :** అమ్మ ఒడి ట్రస్ట్ అధినేత పద్మనాభ నాయుడు ఆధ్వర్యంలో
వెస్ట్ బెంగాల్ రాష్ట్రం , మిన్నాపుర్ జిల్లా, నెక్రుసుమీ గ్రామం, వారు చిత్తూరు జిల్లాలోని, పూతలపట్టు నియోజకవర్గం, వేదమూరు మండలం, భూమిరెడ్డి పల్లె వద్ద ఉన్న, నూలు మిల్లులో పనిచేసుకుని జీవిస్తున్న కుటుంబాలు ఉన్నాయి, దుమిని , రామ్ అనే దంపతులకు, వారు నివాసం ఉన్న చోట మగ బిడ్డకు జన్మనిచ్చింది, బిడ్డలో కదలిక లేకపోవడంతో. ప్రభుత్వ హాస్పిటల్ కు తీసుకుని వచ్చారు, వైద్యులు పరీక్షలు చేసి మరణించిందని చెప్పడం తో వారికి ఎక్కడ కననం చేయాలో ఏడుస్తుండగా ఇది గమనించిన వారు అమ్మఒడికి తెలపగా వెంటనే అమ్మఒడి ట్రస్ట్ ఫౌండర్ చెరుకూరి పద్మనాభనాయుడు, మధుబాబురెడ్డి (12. వ వార్డు కార్పొరేటర్) సంప్రదాయ పద్ధతిలో అంత్య క్రియలు చేసారు, మృతుని బంధువులు, అమ్మఒడి సేవలను అభినందిస్తూ.... రాష్ట్రం . కాని, రాష్ట్రంలో. మాకు అండగా నిచిన మీకు ధన్యవాదాలతో కన్నీరు పెట్టుకున్నారు.

## వరదప్ప నాయుడు పురపాలక ఉన్నత పాఠశాల భవన నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయండి

- బిజెపి నాయకులు చిట్టిబాబు కొల్లా డిమాండ్.



**చిత్తూరు, జూలై 02 పెన్ పవర్ న్యూస్ :** చిత్తూరు పట్టణంలో దాదాపు అర్థ శతాబ్దానికి పైగా పేద విద్యార్థుల కొరకు విశిష్టమైన సేవలందిస్తున్న డాక్టర్ వరదప్ప నాయుడు మునిసిపల్ ఉన్నత పాఠశాల భవనాలు శిథిలమైపోగా, 2022 లో నాడు నేడు ఫేజ్ 2 కార్యక్రమం ద్వారా నూతన భవన నిర్మాణానికి విద్యాశాఖ మంజూరు చేసింది.

మునిసిపల్ ఇంజనీరింగ్ విభాగపు పర్యవేక్షణలో పాఠశాల యాజమాన్య కమిటీ భవనాలను నిర్మాణం చేసింది. ఫ్లోరింగ్, టాయిలెట్స్ , ఎలక్ట్రిఫికేషన్ పెండింగ్ లో ఉంది. దాదాపు ఒక సంవత్సరం కాలం పనులు జరగక పోవడంతో నిరుపయోగంగా ఉన్న ఈ భవనాలను వీధి వ్యాపారులు ఆక్రమించుకొని దుకాణాలు తెరుచుకున్నారు. పాఠశాల ఆవరణలో వీధి దుకాణాలు పెట్టుకోవడానికి అధికారులకు అనధికార అద్దె చెల్లిస్తున్నామని స్ట్రీట్ వెండర్స్ చెప్పడం గమనార్హం.

ఇప్పటికైనా పట్టణ పరిపాలన శాఖ మరియు జిల్లా సమగ్ర శిక్ష అధికారులు వెంటనే చర్యలు తీసుకుని ప్రస్తుత 2024 -25 విద్యా సంవత్సరంలో జూలై ఆఖరి కల్లా పాఠశాల భవనాలను పూర్తిచేసి, విద్యార్థుల తరగతులు ఇక్కడ జరిగేలా చూడాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు చిట్టిబాబు కొల్లా, జిల్లా మీడియా ఇంచార్జ్ రామభద్ర,, సెంట్రల్ మండల అధ్యక్షులు షణ్ముగం డిమాండ్ చేస్తున్నారు.

## మానవత్వం చాటిన 1వ వార్డ్ మెంబర్.....

- సాధారణ ఆసుపత్రికి వెళ్లి పెన్షన్ అందజేసిన సచివాలయ కార్యదర్శి.....
- టిడిపి నాయకులకు పలువురు అభినందన....



**కిర్లంపూడి, పెన్ పవర్, జూలై 2 :** ఇటివలే పాము కాటుకు గురై కాకినాడ సాధారణ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జగపతినగరం గ్రామానికి చెందిన కోడెల సూర్యనారాయణ అనే వ్యక్తికి జగపతినగరం సచివాలయ సెక్రటరీ డి. వీరబాబు మరియు 1వ వార్డ్ మెంబర్ ఆళ్ళ శ్రీమన్నారాయణ కాకినాడ జనరల్ ఆసుపత్రికి వెళ్లి పెన్షన్ అందజేశారు. మంగళవారంతో ఈ నెల పెన్షన్ గత మూడు నెలల బకాయితో కలిపి ఇచ్చేందుకు సమయం ముగుస్తుండడంతో మళ్లీ వచ్చే నెల బకాయి ఇచ్చే అవకాశం ఉంటుందో ఉండదో అని వార్డు మెంబర్ శ్రీమన్నారాయణ చొరవ తీసుకొని గ్రామ సర్పంచ్ గుడాల శ్రీలత రాంబాబు మరియు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చదరం చంటిబాబు మార్గదర్శకాలతో సచివాలయ కార్యదర్శి వీరబాబును సంప్రదించి పెన్షన్ ఇచ్చేందుకు కాకినాడ సాధారణ ఆసుపత్రికి వెళ్లాలని కోరగా దానికి కార్యదర్శి తప్పకుండా వెళ్దామని అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి పెన్షన్ డబ్బు ఏదో ఒక విధంగా ఉపయోగపడుతుందనే ఉద్దేశంతో కాకినాడ వెళ్లి పెన్షన్ను అందజేయడం జరిగిందని శ్రీమన్నారాయణ తెలిపారు. పెన్షన్ అందుకున్న పెన్షన్ దారుడు ఆనందంతో ఇక్కడ వరకు వచ్చి పెన్షన్ అందజేయడం చాలా సంతోషమని టిడిపి నాయకులకు, సచివాలయ కార్యదర్శికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలి



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జూలై 2:** ఈనెల నాలుగో తేదీన జరిగే దేశవ్యాప్త విద్యా సంస్థల బంద్ ను జయప్రదం చేయాలని
ఐక్య విద్యార్థి సంఘాలు పిలుపునిచాయి. ఈ మేరకు తాడేపల్లిగూడెం ఏరియాలో అన్ని కాలేజీలకు, పాఠశాలలకు బంద్ నోటీసులు ఇచ్చారు. జరిగింది. ఈ సందర్భంగా స్థానిక జెడ్పీ హైస్కూల్ హెడ్మాస్టర్ కి బంద్ నోటీసు పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు రూప శంకర్, జిల్లా నాయకులు శ్రీను ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు నాగేంద్ర కార్యదర్శి రవి ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఎన్టిఏ జాతీయస్థాయి పరీక్షలు నిర్వహించడంలో విఫలమైందన్నారు. నీట్ పరీక్ష లీకేజీ వెనక పెద్ద కుంభకోణం ఉందన్నారు. నీట్ ,పీజీ పరీక్షలు 12 గంటల ముందు వాయిదా వేయడం యూజీసీ నెట్ పరీక్ష రద్దు చేయటం వంటివి విద్యార్థుల్లో తీవ్రమైన ఆందోళన జరిగిందన్నారు. నీట్ స్కాంపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి దోషులను కఠినంగా శిక్షించాలని దేశవ్యాప్తంగా విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చా యన్నారు. జులై నాలుగున జరిగే విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని విద్యాసంస్థల యాజమాన్యాలను కోరామన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ఎన్ డి ఏ ప్రభుత్వం విఫలమైందన్నారు. తక్షణమే కేంద్ర విద్యాశాఖ మంత్రి నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలన్నారు పేపర్ లీకేజీ లో పాత్ర ఉన్న వారందరినీ కఠినంగా శిక్షించాలని ఇటువంటి సంఘటనలు పునరా వృతం కాకుండా చూడాలని కోరారు.

## ఏరువాక శాస్త్రవేత్తల క్షేత్రస్థాయి పర్యటనలు



**తాళ్ళపూడి, పెన్ పవర్, జూలై 2:** తూర్పుగోదావరి జిల్లా చ ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు మంగళవారం తాళ్లపూడి, కొవ్వూరు, నిడదవోలు మండలాల్లో క్షేత్రస్థాయి పర్యటన చేసి, ప్రస్తుతం పెరుగుతున్నటువంటి వరి నారుమళ్లు, నాట్లు పరిశీలించారు. నారు ఆరోగ్యంగా ఉన్నట్టుగా గమనించారు. అలాగే నాట్లు వేసినప్పుడు కూడా మొక్కలంతా ఆరోగ్యంగా ఉండి కొన్ని చోట్ల అయితే మూన కూడా తిరిగినట్టుగా తెలిపారు. ప్రయోగాల నిమిత్తం ఇచ్చిన విత్తనాల చిరు సంచులు, అలాగే క్షేత్రస్థాయి ప్రదర్శనలో భాగంగా ఉన్నటువంటి బిపిటి 3082, బిపిటి 2858, ఎంటీయూ 1271, 1275, 1310 వంటి రకాలు కూడా రైతులు నారు మడి స్థాయి నుండి నాట్లు వేసుకునే స్థాయి వరకు కూడా గమనించడం జరిగింది. రైతాంగం అంతా శాస్త్రవేత్తలు సిఫారసు చేసినటువంటి ఎరువులను వేయటం గమనించారు.
ఎరువులను సమపాళ్ళలో రైతు సోదరులు పంటకు అందించడం గమనించారు. కాబట్టి పంట ఆరోగ్యంగా ఉండి, ఈ సార్వాలో రైతాంగం మంచి దిగుబడి సాధించేటటువంటి అవకాశం ఉందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. రాజమహేంద్రవరం ఏరుపాక కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ సిహెచ్.వి.నరసింహారావు, డాక్టర్.పి.అమ్మాజీ, డాక్టర్ హైమజ్యోతితో పాటు స్థానికంగా వ్యవసాయ అధికారులు తాళ్లపూడి మండల వ్యవసాయ అధికారిణి రుచిత, కొవ్వూరు, నిడదవోలు మండలాల వ్యవసాయ అధికారులు గంగాధర్, సత్యనారాయణ, విఏఏలు కూడా క్షేత్ర పర్యటనలో పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలి





**బిజెపి నర్సాపురం మీడియా ఇంచార్జ్ సోమేశ్వరరావు డిమాండ్**

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జూలై 2:** పార్లమెంటులో హిందువుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన రాహుల్ గాంధీ భేషరతుగా క్షమాపణ చెప్పాలని బిజెపి నరసాపురం పార్లమెంటు మీడియా ఇంచార్జి నరిశే సోమేశ్వర రావు డిమాండ్ చేశారు. మంగళవారం తన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్లో రాహుల్ గాంధీ హిందూత్వం పై, ప్రధాని నరేంద్రమోడీపై చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. రాహుల్ గాంధీ ఒక మతానికి మద్దతు చెబుతూ హిందువుల మీద దుర్భాషలాడడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 1975లో ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ తీసుకొచ్చి దేశ ప్రజలను ఇబ్బందులకు గురి చేశారని తెలిపారు. ఇందిరాగాంధీ హత్యానంతరం సిక్కులను ఊచకోత కోశారని తెలిపారు. పశ్చిమ బెంగాల్, కేరళ, మణిపూర్ వంటి కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో హిందువులపై అఘాయిత్యాలు జరిగినా రాహుల్ గాంధీ ఖండించలే దని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ ఒక యుగపురుషు డని అభివర్ణించారు. ప్రస్తుతం కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు కావడం లేదని విమర్శించారు. రాహుల్ గాంధీ మానసిక స్థితి సరిగా లేదని ఎద్దేవా చేశారు. హిందువులపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను లోక్ సభ స్పీకర్ రికార్డుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా పార్లమెంట్లో ఎంఐఎం ఎంపీ ఓవైసీ, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను పరిగణనలోకి తీసుకుని వారి పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయాలని సోమేశ్వరరావు డిమాండ్ చేశారు. తాడేపల్లిగూడెం బిజెపి ఇంచార్జ్ ఈతకోట కూడా తాతాజీ మాట్లాడుతూ రాహుల్ గాంధీ హిందువులను కించపరిచే విధంగా మాట్లాడారన్నారు. కాశ్మీర్లో హిందువులను ఊచకోత కోసినప్పుడు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. నెహ్రూ, ఇందిరాగాంధీ సమయాల్లో హిందువులపై దాడులు జరిగాయని తెలిపారు. వివిధ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో దాడులు జరిగినప్పుడు రాహుల్ గాంధీ ఎందుకు స్పందించ లేదని స్పందించారు. ఏనాడూ హిందూ దేవాలయాలకు రాహుల్ గాంధీ వెళ్ళిన సందర్భాలు లేవన్నారు. ప్రజా సమస్యల గురించి పార్లమెంట్లో ప్రస్తావించకుండా అనవసర వ్యాఖ్యలు చేయడం పట్ల ఆయన అభ్యంతర వ్యక్తం చేశారు కాంగ్రెస్ పార్టీ చరిత్రను రాహుల్ గాంధీ కుటుంబం పాడు చేసిందని చెప్పారు. అనంతరం ప్రధాని మోడీ పిలుపుమేరకు నరిశే సోమేశ్వరరావు కార్యాలయ ఆవరణలో తల్లికి వందనం పేరుతో సోమేశ్వరరావు, తాతాజీ తదితరులు మొక్కలు నాటారు. ఈ విలేకరుల సమావేశంలో బిజెపి నాయకులు కోట రాంబాబు, దొంతకుర్తి శ్రీను, గరగప్రసాద్, రామగాని సత్యనారా యణ, మారిశెట్టి నరసింహమూర్తి పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్





**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 2 :** స్వర్గీయ సిరపు రాజశేఖర్ రెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ మంగళవారం జగ్గంపేటలో ప్రారంభించారు. జగ్గంపేటకు చెందిన జె.వి.ఆర్ గ్రూప్స్ అధినేత జీనుమణి బాబు, బాలాజీ రెస్టారెంట్ బాలు రెడ్డి, రాజశేఖర్ రెడ్డి మిత్ర బృందం ఆధ్వర్యంలో టోర్నమెంట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిగా హాజరై ముందుగా రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించి క్రికెట్ పోటీలు ప్రారంభించడం జరిగింది. 32 టీములు పాల్గొంటున్న ఈ టోర్నమెంట్ ప్రథమ బహుమతి జీను మణిబాబు రూ.22222, ద్వితీయ బహుమతి దేవరపల్లి మూర్తి రూ.15555, తృతీయ బహుమతి వెలిశెట్టి బుజ్జి రూ.5555 అందిస్తున్నారు. వారం రోజులు పాటు ఈ క్రికెట్ పోటీలు జరుగుతాయని నిర్వాహకులు తెలియజేశారు. ముఖ్యఅతిథి జ్యోతుల నవీన్ క్రీడాకారులతో కలిసి క్రికెట్ ఆడారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ తనకు అత్యంత ఆత్మీయుడు రాజశేఖర్ రెడ్డి దూరమై ఐదు సంవత్సరాలు దాటిన అదే ఆప్యాయత అదే అనుబంధంతో వారి కుటుంబం వారి బృందం అనేక సేవా కార్యక్రమాలు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారన్నారు. ఇదే ఒరవడి 10 కాలాలు మనందరం కలిసి కొనసాగిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, అనుకుల శ్రీకాంత్, నీలం శ్రీను, బచ్చల సుధీర్, బోండా రాజేష్, రాయి సాయి, కోడూరి రమేష్, పీల మహేష్, కురుమళ్ళ నాగేశ్వరరావు, వైభోగుల కొండబాబు యాదవ్, మండపాక వెంకటేశ్వరరావు, బండారు నాని, నాగిరెడ్డి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# వాడపల్లి వెంకన్నకు విరాళం





**ఆత్రేయపురం పెన్ పవర్ జులై 2:** కోనసీమ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన శ్రీ కలియుగ చందన వెంకటేశ్వర స్వామి అలివేలు మంగ పద్మావతి సమేతంగా కొలువై ఉన్న వాడపల్లి క్షేత్రానికి భక్తులు వేలాదిగా తరలి వస్తున్నారు. మంగళవారం ఆ చందన వెంకటేశ్వర స్వామి దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించి జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు విరాళం సమర్పించారు. పసలపూడి గ్రామానికి చెందిన కర్రి కృష్ణారెడ్డి సూర్యకుమారి దంపతులు 50,000, రూ,విరాళం రాజమహేంద్రవరానికి చెందిన ఆకుల సురేష్ లీల భవాని దంపతులు 15,620 రూ స్వామివారి ఆలయంలో సన్నిధి లో ఉన్నటువంటి గోసంరక్షనార్థం,గోవులకు విరాళం అందించారు వీరిని ఆలయ అర్చకులు వేదమంత్రాలు తో ఆశీర్వదించి స్వామి వారి చిత్రపటాన్ని అందించారు.

# నేటి నుంచి మంచిలి రైల్వే గేట్ మూసివేత

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జులై 2:** అత్తిలి, మంచిలి రైల్వే గేటు బుధవారం నుండి శుక్రవారం వరకు మూసివేస్తున్నట్లు తణుకు రైల్వే ఇంజనీర్ తెలిపారు. రైల్వే లైను మరమ్మతుల నిమిత్తం గేటు మూసివేస్తున్నట్లు పేర్కొన్నారు. తాడేపల్లిగూ డెం నుండి ఆచంట వెళ్ళే ఆర్టీసీ బస్సులు తణుకు మీదుగా నడుపుతున్నట్లు తాడేపల్లిగూడెం డిపో మేనేజర్ తెలిపారు. తాడేపల్లిగూడెం నుండి అత్తిలి కి ఉదయం ఐదున్నర గంటల నుండి ప్రతి రెండు గంటలకు ఆచంట కు తణుకు మీదుగా బస్సులు నడుపబడతాయని తెలిపారు.

## పోలవరం నియోజకవర్గం టిడిపి కన్వీనర్ గా అవకాసం ఇవ్వండి



**జీలుగుమిల్లి ,పెన్ పవర్, జూలై 2** ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల సమస్యలు వారి హక్కుల కోసం పోరాటం చేస్తున్నానని పోలవరం నియోజకవర్గం టిడిపి కన్వీనర్ గా అవకాశం ఇస్తే పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని మన్యం ఆదివాసి అభివృద్ధి సంగం రాష్ట్ర అధ్యక్షులు పదం వెంకటకృష్ణ తెలిపారు. మంగళవారం ఆయన జీలుగుమిల్లిలో మాట్లాడుతూ టిడిపి ఆవిర్భావ నుండి మా కుటుంబం నేను ఎంతో కృషి చేస్తున్నామని అన్నారు. మాది వ్యవసాయ కుటుంబం. టిడిపి పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీ రామారావు ఏజెన్సీలో గిరిజనుల అభివృద్ధికి ఎన్నో చట్టాలు తెచ్చారని గుర్తు చేశారు. మన్యం ఆదివాసి అభివృద్ధి సంగం 2013లో స్థాపించి ఏజెన్సీలో గిరిజనులు అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నానని ఆయన తెలిపారు .ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పళ్ళ శ్రీనివాసులను కలిసి నియోజకవర్గ కన్వీనర్ గా అవకాశం ఇవ్వాలని చెప్పగా వారు సానుకూలంగా స్పందించి అవకాశం ఇస్తానని తెలిపారని పదం వెంకటకృష్ణ అన్నారు. అంతేకాకుండా పార్టీ వ్యవహారంలో రాష్ట్రవ్యాప్తంగా టిడిపి మంత్రులు ,ఎమ్మెల్యేలతో అనేక ముఖ్య నాయకులతో పరిచయం ఉందని తెలిపారు. పోలవరం నియోజకవర్గం లోని ఏడు మండలాల టిడిపి నాయకులు గిరిజన నాయకులతో మంచి చస్తా సంబంధాలు ఉన్నాయని తెలిపారు. నియోజకవర్గ కన్వీనర్ గా అవకాశం ఇస్తే పార్టీని ముందుకు నడిపిస్తానని హామీ ఇచ్చారు .అదేవిధంగా నాయకులు కూడా అవకాశం ఇవ్వాలని చూస్తున్నారని తెలిపారు.

# రోగులకు ఇబ్బంది కలగకుండా మెరుగైన చికిత్స అందించాలి





**గోకవరం, పెన్ పవర్, జూన్ 02:** ఆసుపత్రికి వచ్చే రోగులకు, ఇబ్బంది కలగకుండా మెరుగైన వైద్యం అందించాలని స్థానిక ప్రభుత్వ వైద్యులను మండల టీడీపీ నాయకులు కోరారు. గోకవరం సామాజిక ఆరోగ్య కేంద్రం నందు ఉన్నటువంటి సమస్యలను ఆస్పత్రి ప్రధాన వైద్యురాలు డాక్టర్ వనజా కుమారిని మంగళవారం నాడు గోకవరం మండల టీడీపీ క్లస్టర్ అధ్యక్షులు ఉంగరాల రాము, కన్నబాబు, అడపా భరత్ కుమార్, సొసైటీ మాజీ చైర్మన్ గాజింగం సత్తిబాబు అడిగి తెలుసుకున్నారు. హాస్పటల్లో ఉన్న రోగులను పరామర్శించి, అక్కడికి వచ్చిన రోగులు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి మెరుగైన వైద్య సేవలు అందించడం కోసం ప్రధాన అంశాలను డా.వనజా కుమారిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ప్రధానమైన ఆపరేషన్ లు జరగాలంటే సర్జన్ అవసరం ఎంతైనా ఉందని ఆమె నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. అదే విధంగా ఆపరేషన్ థియేటర్ వద్ద వర్క్ స్టేషన్ ను ఏర్పాటు చేయాలని దానితో పాటు రెండు ఏసీలు అవసరం కూడా ఉందని ఆమె విన్నవించారు. ప్రతి మంగళవారం సదరన్ క్యాంపు వచ్చే డాక్టర్ ప్రదీప్ సుందర్ వైద్యం కోసం రోగుల సంఖ్య అధికంగా ఉంటుందని పలు రోగులు నాయకులు దృష్టికి తీసుకువచ్చారు. రానున్న కాలంలో ఆయన సేవలు గోకవరం ఆస్పత్రికి పొడిగించాలని రోగులు కోరారు. ఈ సందర్భంగా ప్రదీప్ సందర్భంగా నాయకులు ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. జనరల్ ఫిజీషియన్ డా.రోజా చైతన్య, చిల్డ్రన్స్ డా. ఝాన్సీ రాణి, ఎనస్తీసియన్ డా. రామలక్ష్మిలను కలిసి రోగులకు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రికి కావలసిన ప్రాథమిక సదుపాయాలను అందించడం కోసం స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దృష్టిలో తక్షణమే ఉంచుతామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తంటి కొండ దేవస్థాన మాజీ చైర్మన్ బద్దిరెడ్డి బాబి , రంప యర్రంపాలెం సర్పంచ్ బాదంపూడి హర్షిత ప్రకాష్, నారా ప్రసాద్, బద్దిరెడ్డి రవి, టిడిపి మీడియా కోఆర్డినేటర్ కొంగరపు రాజు, బోలగుండ రాజారెడ్డి, పళ్ళ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం

- రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంతెన సీతారాం
- సిపిఎం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్



**వి.ఆర్. పురం పెన్ పవర్.జూలై 2:** మండలంలోని రేఖపల్లి సిపిఎం కార్యాలయం వద్ద మంగళవారం పంకు సత్తిబాబు అధ్యక్షతన మండల కమిటీ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంతెన సీతారాం,రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంతెన సీతారాం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పోలవరం ప్రాజెక్టు పరిశీలించి,దేశాల నుండి నిపుణులను రప్పించి కాపర్ డ్యాం ని,పరిశీలించి నివేదిక ఇవ్వాలని నిపుణులను రప్పించారు.పోలవరం డ్యామ్ కోసం త్యాగం చేస్తున్న నిర్వాసితుల కోసం ఒక్క మాట కూడా మాట్లాడలేదని ఎంతసేపు ప్రాజెక్టు గురించి,మాట్లాడుతున్నాడే తప్పా దానివల్ల నష్టపోతున్న నిర్వాసితుల గోడు వినడం లేదని,నిర్వాసితుల విషయమే మాట్లాడటం లేదని వారు అన్నారు,గత ప్రభుత్వం ఐదు సంవత్సరాలుగా నీటిలో ముంచేసిందని,ఈ ప్రభుత్వం అయినా నిర్వాసితులకు న్యాయం చేస్తుందని,అనుకుంటే ఈ ప్రభుత్వం కూడా నిర్వాసితులను పట్టించుకోకుండా గోదావరిలో ముంచేస్తుందని,పోలవరం నిర్వాసితుల పునరావాసంపై శ్వేతపత్రం ప్రకటించండి,

గత పదేళ్ళలో నిర్వాసితులు,నిర్వాసిత గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదు.

గతంలో వచ్చిన వరదల్లో గ్రామాలకు గ్రామాలు మునిగిపోయాయి.

కాంటూరు లెక్కలు తిరిగి సరి చేయాలి.

ప్రస్తుత ధరల ప్రకారం నష్టపరిహారం,పునరావాస ప్యాకేజీ ప్రకటించాలి.

18 ఏళ్ళు నిండిన ప్రతీ ఒక్కరినీ పరిగణలోకి తీసుకోవాలి.

ఇప్పటి వరకు డ్యామ్ నిర్మాణంలో వెల్లడైన అవకతవకలు వంటి ఇతర అంశాలపై కేంద్ర ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి.

అవకతవకలకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలి.

వర్షాకాలం,గోదావరి వరదల సమయంలో గ్రామాల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని,సరైన వైద్యం అందక ప్రైవేటు వైద్యశాలను ఆశ్రయిస్తున్నారని,నగదు వృధా చేసుకుంటున్నారని ఆయన అన్నారు.పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కారం కాకపోతే వారి తరఫున పోరాటాలు చేస్తామని వారు హెచ్చరించారు.ఇకనైనా ప్రభుత్వం స్పందించి గోదావరి వరదల సమయంలో నిర్వాసితుల గ్రామాలలో తగు చర్యలు చేపట్టాలని,వారు కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పూనెం సత్యనారాయణ,మండల కార్యదర్శి సోయం చిన్నబాబు చింతూరు మండల కార్యదర్శి సీసం రమేష్ మండల నాయకులు పులి సంతోష్ కుమార్,ప్రదీప్ కుమార్ వడ్లాది రమేష్ సీనియర్ నాయకులు కుంజ నాగిరెడ్డి కారం సుందరయ్య,తదితరులు పాల్గొన్నారు.

## అతిసారపట్ల అప్రమత్తంగా ఉండాలి.ఆర్బీఎస్ కె, ఎన్ సిడి అధికారి డాక్టర్ ప్రభాకర్




**కరప, పెన్ పవర్, జూలై02:**జిల్లాలో అక్కడక్కడ అతిసారవ్యాధి కేసులు నమోదవుతున్న నేపథ్యంలో, దానిపట్ల అప్రమత్తంగా ఉండాలని, పాఠశాలల్లో, అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు, తల్లిదండ్రులకు తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలపై అవగాహన కల్పించాలని ఆర్బీఎస్కే(రాష్ట్రీయ బాలల స్వస్తిక్ కార్యక్రమం), ఎన్సీడీ (నాన్ కమ్యునిటబుల్ డిసీజెస్) ప్రత్యేకాధికారి డాక్టర్ ప్రభాకర్ సూచించారు. యాంటీ డయేరియా కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆయన వేళంగి పీహెచ్సీ పరిధిలోని వేములవాడ అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి, అంగ్వాడీ కార్యకర్తలకు, చిన్నారుల తల్లిదండ్రులకు అతిసార, ఇతర వ్యాధుల గురించి, తీసుకోవాల్సిన చర్యలను వివరించి, అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరికీ ఓఆర్ఎస్, జింక్ ప్యాకెట్లను అందజేయాలన్నారు. వేళంగి పీహెచ్సీ డాక్టర్ ఎంకే సౌజన్య మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో అతిసార నిరోధానికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఎంఎలె హెచ్ పి లతో తాగునీటిని పరీక్షించడం జరుగుతోందన్నారు. క్లోరినేషన్ చేయించిన మంచినీటినే సరఫరా అయ్యేలా చూస్తున్నామన్నారు. 20 లీటర్ల మంచినీటికి ఒక క్లోరిన్ టాబ్లెట్ కలిపేలా పంచాయతీలకు వివరిస్తున్నామన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, బహిరంగ ప్రదేశాలలో మలమూత్ర విసర్జన చేయరాదని, ఆహారం తీసుకునేటప్పుడు, చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలన్నారు. ఈగలు, దోమలు రాకుండా చూసుకోవాలన్నారు. కాచి చల్లార్చిన మంచినీటినే తాగాలన్నారు. నిల్వ ఉన్న ఆహారపదార్థాలను భుజించరాదని డాక్టర్ సౌజన్య సూచించారు. వేళంగి పీహెచ్సీ సిబ్బంది ఎంపీ హెచ్ ఓ కె. గోవిందరావు, ఎంపీహెచ్ఎస్ రమణారావు, ఎంఎస్ఎహెచ్సీ కీర్తి, ఏఎన్ఎం లావణ్య, ఎంపీహెచ్ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## వరద సమీక్ష సమావేశానికి అధికారులు డుమ్మా





- అటవీ శాఖ అధికారులు రహదారి మార్గానికి క్లియరెన్స్ ఇవ్వాలి
- పోలవరం ప్రాజెక్టు సర్వం త్యాగం చేయడమే మేము చేసుకున్న పాపమా

**కూనవరం,పెన్ పవర్,జూలై 2.** వరద సమీక్ష సమావేశాన్ని తాసిల్దార్ కార్యాలయం నందు మండల తాసిల్దార్ మురళీకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు లేకపోవడం గమనార్హం. శబరి,గోదావరి రెండు జీవనదులు ప్రవహిస్తున్న నదీ పరివాహ ప్రాంతమైన కూనవరం మండలంలో వరదల సమయంలో రెండు నదులు ఉగ్రరూపం దాల్చితే ఎలా ఉంటుందో 1986 తరువాత అటువంటి మహా ఉగ్రరూపాన్ని 2022 సం లో స్థానిక ప్రజలు ప్రాణాలను అరిచేతిలో పెట్టుకుని ఎత్తయిన ప్రాంతాలకు వెళ్ళవలసిన దుస్థితి ఏర్పడింది. ప్రాణం నష్టం తప్ప ఆస్తి నష్టానికి అవధులు లేవు.అటువంటి విపత్కార పరిస్థితులను దగ్గరుండి అధికారులు చూసిన వరద సమీక్ష సమావేశానికి మండల స్థాయి అధికారులు లేకపోవడం వారి అసమర్థతకు నిదర్శనమని సమావేశానికి వచ్చిన పలువురు అన్నారు.ఈ సమావేశంలో పలువురు మాట్లాడుతూ వరదలు వస్తే రహదారి మార్గం లేకపోవడం ఇక్కడ ప్రజలు ఏం పాపం చేసుకున్నారని పోలవరం ప్రాజెక్టుకు సర్వం త్యాగం చేయడమే వీరి పాపమా అని అన్నారు.కోతులుగుట్ట నుండి ఏడ్రాళ్లపల్లికి రహదారి మార్గం వేయమని స్థానిక ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా మొరపెట్టుకుంటున్న రాజకీయ నాయకులు,అధికారులు అటువైపుగా అడుగులు వేయకపోవడం చాలా దుర్మార్గమని అన్నారు.వరదల సమయంలో ప్రజలకు ఏడు గుర్రాలపల్లి రహదారి అతి ముఖ్యమైన మార్గమని తెలిసిన ఫారెస్ట్ అధికారులు క్లియరెన్స్ ఇవ్వడం లేదని అన్నారు.వరదల సమయంలో గోదావరి ఎంత వస్తుందో ప్రజలకు తెలియజేయవలసిన బాధ్యత అధికారులపై ఉన్నదని,నిత్యవసర వస్తువులు తీసుకురావడనికి, అనారోగ్యానికి గురైన వారిని ప్రెగ్నెంట్ మహిళలకు అత్యవసర చికిత్స అందించడానికి మార్గము లేక ప్రాణాలు విడిచిన వారు ఉన్నారని అన్నారు. వరద రిలీవ్ సెంటర్లలో మొబైల్ బాత్రూంలు,సోలార్ లైట్లు, నిత్యవసర వస్తువులు ముందుగా సమకూర్చాలని సూచించారు.మూడు నెలలు వరదలు వలన ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నందున 3నెలలు 50 కేజీలు బియ్యం,5 వేలు నగదు సాయం చేయాలని అన్నారు.ప్రభుత్వం ఎంత సహాయం చేసినా అధికారుల యంత్రాంగం వరదల సమయంలో అప్రమత్తంగా ఉంటేనే ప్రజలకు ఇబ్బందులు గురికాకుండా ఉంటారని అన్నారు.చివరిగా తాసిల్దార్ మురళీకృష్ణ మాట్లాడుతూ వరద సమావేశాలను గ్రామాల్లో కూడా నిర్వహిస్తామని ప్రజలు ఎటువంటి భయభ్రాంతులకు గురికాకుండా ముందస్తు చర్యలు చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పాయం రంగమ్మ,జడ్పిటిసి గుజ్జ విజయ,స్థానిక సర్పంచ్ మల్లంపల్లి హేమంత్, వైస్ ఎంపీపీ బండారు సాంబశివరావు,ఎంపీపీ కొమ్మాని అనంతలక్ష్మి,కొమరం పెంటయ్య,ఎంపీడీవో ప్రేమ్ సాగర్,ఎస్ ఐ కె శ్రీనివాస్, వివిధ పార్టీల నాయకులు,మండల ప్రజలు పాల్గొన్నారు.

## మొక్కలు నాటండి పర్యావరణాన్ని పరిరక్షించండి.



**ఏలేశ్వరం, పెన్ పవర్, జూలై 2:** మొక్కలు నాటండి పర్యావరణాన్ని పరిరక్షించండి అని కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు చిలుకూరి రామ్ కుమార్ పిలుపునిచ్చారు. అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమానికి జిల్లా ప్రోగ్రాం ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న పైల సుభాష్ చంద్రబోస్ ఆధ్వర్యంలో అప్పనపాలెంలో మంగళవారం అమ్మ పేరుతో మొక్క కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షుడు చిలుకూరి రామ్ కుమార్, ఉపాధ్యక్షుడు ఉమ్మిడి వెంకట్రావు పాల్గొన్నారు. గ్రామంలో మొక్కలు నాటిన అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ చెట్లు నాటడం వల్ల పర్యావరణంలో వ్యర్థ వాయువులు తగ్గి ఆరోగ్యకరమైన ఆక్సిజన్ శాతం పెరుగుతుందన్నారు. సమస్య జీవకోటికి ప్రాణాధారమైన ఆక్సిజన్ పెరగడం పర్యావరణ పరిరక్షణ అవుతుంది అన్నారు. అమ్మ పేరుతో ఒక మొక్క నాటితే ఆ మొక్కను అమ్మలాగా ప్రేమతో చూసుకుంటారని ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో చింతల పాండవులు , పైల అయ్యప్ప, కర్రోతి రాము, ముచ్చి అప్పల రాజు, కొల్లిపర సురేంద్ర, రెడ్డి రాజు, భజంతుల మణి ,పొన్నాడ సత్తిబాబు, సిరిపురం సత్తిబాబు, వాగు రమేష్ ,సొల్లేటి నరసింహ, పొట్నూరి అప్పారావు, కర్రోతు గణేష్, గండేటి వేణు, అప్పన్నపాలెం గ్రామస్తులతో పాటు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాడపల్లి వెంకన్న ఆలయ ద్వారాలు మూసివేత





- ఆలయ డిసి పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు భక్తులు ఫిర్యాదు

**ఆత్రేయపురం పెన్ పవర్ జూలై 2:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లి గ్రామంలో వెలిసిన ఏడువారాల వెంకన్న దేవుడుగా విరజిల్లుతున్న ఆలయ సన్నిధిలో మంగళవారం వివాదం నెలకొంది. వెంకన్న ఆలయ ఉత్తర దక్షిణ ద్వారాలు అకస్మాత్తుగా మూసివేయడంతో డిప్యూటీ కమిషనర్ పై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందిన ఆలయం శనివారం ఒక్కరోజే 50 వేల నుండి 75 వేల వరకు భక్తులు ఆలయానికి తరలి వస్తున్నారు . పవిత్రమైన పుణ్యక్షేత్రంలో ఇలాంటి సంఘటన జరగడం విడ్డూరంగా ఉందని హిందువుల మనోభావాలు దెబ్బతినేలా ఆలయ వాస్తును తుంగలో త్రొక్కేలా డిప్యూటీ కమిషనర్



భూపతి రాజు కిషోర్ కుమార్ వ్యవహరిస్తున్న తీరును భక్తులు తప్పుపట్టారు . ప్రైవేటు ఉద్యోగులుగా ఆలయంలో విధులు నిర్వహిస్తున్న వ్యక్తుల సలహాతో నియంతృత్వంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏడువారాల వెంకన్న దర్శనానికి దూర ప్రాంతాల నుండి ప్రయాస పడే వచ్చే భక్తులకు ఆలయ సిబ్బంది నిరాశ కలిగిస్తున్నారని,సరైన సమాచారం ఇవ్వక భక్తులు ఇక్కట్లు తప్పడం లేదని భక్తుల ఆవేదం చెందుతున్నారు. గ్రామ నాయకులు ప్రజలు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్,రాజమండ్రి ఆర్.జె. సి, విజిలెన్స్ ఎన్ ఫోర్స్ మెంట్ కు అతను డి.సి పోస్టులోకి ఎలా వచ్చారని, గతంలో చేసిన పనితీరును ప్రస్తుతం చేస్తున్న వ్యవహారాన్ని పరిగణంలో తీసుకుని శాఖాపర దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు భక్తులు ఉన్నతాధికారులు కోరారు.

## ఆసుపత్రి కి వెళ్లి పింఛన్ అందించిన సచివాలయ ఉద్యోగి.



**ఆలమూరు, పెన్ పవర్, జూలై 02:**ఆలమూరు మండలం పినపళ్ల గ్రామానికి చెందిన గోపిశెట్టి శ్రీరాములు గత పది రోజులుగా అనారోగ్యంతో రాజమహేంద్రవరం హీలియోస్ ఆసుపత్రిలో చికిత్స తీసు కుంటున్నారు. వృద్ధాప్య పింఛను లబ్ధిదారుడైన ఆయనకు పింఛను మొత్తాన్ని అందించడానికి సోమవారం ఆయన ఇంటికి వెళ్లిన గ్రామ సర్వేయర్ మొహీనుద్దీన్ కు శ్రీరాములు ఆసుపత్రిలో చికిత్స తీసు కుంటున్నారన్న విషయం తెలిసింది. దానితో మంగళవారం మొహీనుద్దీన్ రాజమహేంద్రవరం వెళ్లి ఆసుపత్రిలో చికిత్స తీసు కుంటున్న శ్రీరాములకు స్వయ ంగా పింఛన్ మొత్తాన్ని అందిం చారు.మోహినుద్దీన్ కార్యదీక్షను పలువురు అభినందించారు.

## ఏపీఈపీడీసీఎల్ మొబైల్ యాప్, వెబ్సైట్ ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చు




**గోకవరం, పెన్ పవర్, జూలై 02:** ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) వినియోగదారులు విద్యుత్ బిల్లులను ఏపీఈపీడీసీఎల్ వెబ్సైట్, మొబైల్ యాప్ ద్వారా చెల్లించవచ్చని సంస్థ చైర్మన్ %ಡ% మేనేజింగ్ డైరెక్టర్ పృధ్వీతేజ్ తెలియజేశారని గోకవరం విద్యుత్ శాఖ ఏఈ టీవీఎస్ఎన్ మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ బి ఐ మార్గదర్శకాలను అనుసరించి ఇక మీదట ఫోన్ పే, జీ పే, పేటిఎం మరియు ఇతర యూపీఐ యాప్స్ నందు విద్యుత్ బిల్లులు చెల్లించేటప్పుడు ఏపీఈపీడీసీఎల్ పేరు కనిపించదు కనుక వినియోగదారులు సంస్థ ఈస్ట్రన్ పవర్ మొబైల్ యాప్ ని గూగుల్ ప్లే స్టోర్ నుంచి డౌన్లోడ్ చేసికొనిగాని లేదా సంస్థ వెబ్సైటు నుంచి గాని బిల్లులు చెల్లించవచ్చని తెలిపారు. ఏపీఈపీడీసీఎల్ మొబైల్ యాప్ లో గాని లేదా సంస్థ వెబ్సైటులోగాని బిల్లులు చెల్లించేటప్పుడు వినియోగదారులు తమ ఫోన్ పే, జీ పే, పే టిఎం మరియు ఇతర యూపీఐ యాప్స్ తో పాటు డెబిట్, క్రెడిట్, నెట్ బ్యాంకింగ్, వాల్లెట్స్, కాష్ కార్డ్స్ కూడా వాడుకోవచ్చని వినియోగదారులకు విజ్ఞప్తి చేసారు. ఇక మీదట అందరూ ఈ యాప్ ని వినియోగించుకోవాలని అని తెలిపారు.

## ఆసుపత్రిలో ఆహారం, పళ్ళు పంపిణీ






**గోకవరం, పెన్ పవర్, జులై 02 :** గోకవరం ప్రభుత్వ ఆసుపత్రి నందు మంగళవారం నాడు గర్భిణీలకు, రోగులకు రొట్టెలు, పళ్ళు, పాలు తదితర పదార్ధములను స్థానిక విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు పంపిణీ చేశారు. పలు సేవా కార్యక్రమంలో భాగంగా ప్రతి మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న రోగులకు ,అక్కడికి చికిత్స కోసం వచ్చే ప్రజలు ,గర్భిణీలకు రొట్టెలు పాలు, పండ్లను కంబాల శ్రీనివాసరావు అందజేస్తున్నారు. ఈ మంగళవారం కూడా యధావిధిగా అందజేశారు. వారం వారం ఈ సేవా కార్యక్రమాలు జరుగుతూనే ఉంటాయని కంబాల శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమం లో తొరం తేజ కిరణ్, కొవ్వూరి హేమంత్ రెడ్డి, గౌరిశెట్టి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి విక్రమాదిత్యను కలిసిన కొవ్వూరు నియోజకవర్గంలోని జనసైనికులు





**తాళ్ళపూడి, పెన్ పవర్, జులై 2:**జనసేన పార్టీ తాళ్ళపూడి మండల అధ్యక్షులు గంటా కృష్ణ ఆధ్వర్యంలో కొవ్వూరు నియోజకవర్గంలోని జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వచ్చి కొవ్వూరు నియోజకవర్గ టీడీపీ యువ నాయకులు అల్లూరి విక్రమాదిత్యని అన్నదేవరపేటలోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొవ్వూరు నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమి గెలుపులో ప్రముఖ పాత్ర వహించారని, ఏ సందర్భంలోనైనా కొవ్వూరు నియోజకవర్గంలోని జనసైనికులమంతా మీ వెంట నడుస్తూ మీకు అండగా ఉంటామని అల్లూరి విక్రమాదిత్యకు హామీ ఇచ్చారు. పైడిమెట్ట ఎత్తిపోతల పథకం నూతన అధ్యక్షులుగా ముళ్ళపూడి శ్రీరామచంద్ర మూర్తి ఎంపికైన సందర్భంగా ఆయనకు అభినందనలు తెలియజేశారు. అనంతరం అల్లూరి విక్రమాదిత్యకి, ముళ్ళపూడి శ్రీరామచంద్ర మూర్తికి పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, టీడీపీ యువగళం నాయకులు కాకర్ల సత్యేంద్ర ప్రసాద్, జనసేన పార్టీ చాగల్లు మండల అధ్యక్షులు ఉప్పులూరి చిరంజీవి, కొవ్వూరు మండల అధ్యక్షులు సుంకర సత్తిబాబు, తాళ్ళపూడి మండల గౌరవ అధ్యక్షులు చీర్ల సూర్యచంద్రం, వివిధ గ్రామాల జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా పూర్తయిన పెన్షన్లు పంపిణీ




**రంగంపేట, పెన్ పవర్, జులై 02:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మంగా ప్రారంభించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం విజయవంతం అయినట్లు ఇన్చార్జ్ ఎండిఓ పి. వెంకటరత్నం తెలిపారు. మండలంలో పెన్షన్ లబ్ధిదారులకు మొత్తం 98.87 శాతం పూర్తయినట్లు ఆయన తెలిపారు. పెన్షన్ లబ్ధిదారులు 64 మంది మరణించినట్లు,38 మంది వేరువేరు ప్రాంతాల్లో ఉన్నట్టు గుర్తించామని తెలిపారు.మండలంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు,వివిధ శాఖల అధికారులు, సచివాలయం సిబ్బంది ఎంతో ఉత్సాహంగా పెన్షన్ కార్యక్రమం విజయవంతం అయినట్లు ఆయన తెలిపారు.వడిశలేరు గ్రామంలో అనారోగ్య కారణంగా హాస్పటల్లో చికిత్స పొందుతున్న వారికి జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఆళ్ళ గోవిందు సూచన ప్రకారం కూటమి నాయకులు,సచివాలయం సిబ్బంది జిఎస్ఎల్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న అల్లం చెంచులక్ష్మికు, రాజమహేంద్రవరం ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న నందం చిరంజీవికు 7000 రూపాయల పెన్షన్ అందించారు. రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రిలో ఐసీయూలో ఉన్న చంద్రేడు గ్రామానికి చెందిన తామర త్రిమూర్తులుకు ఎన్డీఏ కూటమి నాయకులు మద్దిపూడి సత్తిబాబు, సచివాలయం సిబ్బంది పెన్షన్ అందించారు.

## ఇల్లు దగ్ధమై నిరాశ్రయులైన కుటుంబానికి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ వంట పాత్రలు అందజేత



**తాళ్ళపూడి, పెన్ పవర్, జులై 2:** పైడిమెట్ట గ్రామంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా సోమవారం రాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో పూరిపాక పూర్తిగా దహనమయ్యింది. నిరాశ్రయులైన దేవరపల్లి కిషోర్ కుమార్ కుటుంబానికి ఆసరాగా మానవత స్వచ్ఛంద సేవా సంస్థ తరపున 5 వేల రూపాయలతో వంట పాత్రలను అందజేయడమైనదని సంస్థ మండల అధ్యక్షుడు అంకెం సురేష్ తెలిపారు. ప్రమాదం జరిగిందని తెలిసిన వెంటనే స్పందించిన మొట్టమొదటి సేవా సంస్థ మానవత అని ఆయన అన్నారు. ఎక్కడ అవసరత ఉంటే అక్కడ సంస్థ ముందుగా ఉండి చేయూతనిచ్చి ఆసరానిస్తుందని అన్నారు. సంస్థ రీజనల్ చైర్మన్ వాసిబోయిన చంద్రయ్య మాట్లాడుతూ సంస్థ అధిక మొత్తంలో విద్య, వైద్యానికి ఖర్చు చేస్తుందని, అత్యవసర పరిస్థితుల్లో సంస్థ ఆదుకుంటుందని తెలిపారు. ఈ సంవత్సరానికి సభ్యత్వాల నమోదు ప్రారంభమైనందున ప్రతిఒక్కరూ రూ.600 సభ్యత్వం ఇచ్చి కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సనపల రాజశేఖర్, అప్పన హనుమంతరావు, తిగిరిపల్లి దోసయ్య, పెమ్మాడి దుర్గాప్రసాద్, చెరుకు ఆంజనేయులు, సాయన సుబ్బారావు, బారనాల శంకర్, సున్నా దుర్గారావు, కిషోర్, రమేష్, తుంపూడి నాగ భూషణ గుప్త, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారులు నిర్మించండి. ఎమ్మార్పీఎస్ వినతి.



**మండపేట, పెన్ పవర్.జూలై 2 :** మండపేట నియోజకవర్గ వ్యాప్తంగా అద్వాన్నం గా రహదారులు వెంటనే నిర్మించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ ను కోరారు. ఎన్ డి ఏ మిత్రపక్షమైన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర నాయకులు దూలి జయరాజు మాదిగ మాట్లాడుతూ యుద్ధ ప్రాతిపదికన రోడ్డుల మరమ్మతులు చేపట్టాలనీ కోరారు. మండపేట నియోజకవర్గం లో గత ప్రభుత్వం రహదారుల పట్ల నిర్లక్ష్య వైఖరి కారణంగా రోడ్లు శిథిలమయ్యాయని ఆరోపించారు. మండపేట నుండి ఏడిద, మండపేట నుండి గుమ్మలేరు వెళ్లే ఆర్ అండ్ బి రహదారులు రెండు గుంతలు ఏర్పద్దయన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఏ విధమైన మరమ్మత్తులుకు నోచుకోలేదని పేర్కొన్నారు .వర్షాల కారణంగా పెద్ద గుంతలుగా ఏర్పడ్డయన్నారు. మరింత అద్వానంగా తయారయ్యాయనీ వాపోయారు. ఈ రహదారులలో ప్రయాణించాలంటే వాహనదారులు సాహసం చేయవలసి వస్తుందనీ ఎద్దేవా చేసారు.చాలా దుస్థితి దాపరిచిందనీ దుయ్యబ్టారు .ఈ విధంగా మారిన రోడ్లపై ప్రయాణం నరకయాతన అవుతుందన్నారు. అయినప్పటికీ గత్యంతరం లేక ఈ రోడ్ల మీదనే ప్రయాణం చేయవలసి వస్తుందన్నారు. ఇలాంటి రోడ్లు వర్షాలు వస్తే ఆ నీటితో గుంతలు నిండి గోతులు ఎక్కడ ఉన్నాయో తెలియక ప్రయాణికులు అనేక సార్లు గుంతలో పడి ప్రమాదాలకు గురి అవుతున్నారనీ చెప్పారు. రహదారులు మరమ్మతులు చేయాలని కోరారు. ఈ మేరకు వినతి పత్రం అందజేశారు.

# ఏపీ పీ.జి సెట్-2024లో అత్యుత్తమ ర్యాంకులతో ఆదిత్య డిగ్రీ విద్యార్థుల ప్రభంజనం




**కాకినాడ.పెన్ పవర్ జులై 2 :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పీ.జి ప్రవేశ పరీక్ష – 2024 లో వివిధ సబ్జెక్టుల్లో పదిలోపు 13 ర్యాంకులు సాధించి ఆదిత్య డిగ్రీ కళాశాలల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని ఆదిత్య డిగ్రీ మర పీ.జి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్. నాయుడు తెలియజేసారు.ఏపి పీ.జి సెట్ లో ఆదిత్య డిగ్రీ కళాశాలల విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించారు. రాష్ట్ర స్థాయిలో జరిగిన ఈ పరీక్షలో గణిత శాస్త్ర విభాగంలో 2,4,6,7,9,9 ర్యాంకులతో పాటు వందలోపు 10 ర్యాంకులు సాధించారు. కంప్యూటర్ సైన్స్ విభాగంలో 2,6,8,10 ర్యాంకులతో పాటు వందలోపు 17 ర్యాంకులు సాధించారు. గణాంక శాస్త్ర విభాగంలో 4,5 ర్యాంకులతోపాటు వందలోపు 17 ర్యాంకులు సాధించారు. ఎలక్ట్రానిక్స్ విభాగంలో 2 వ ర్యాంకుతోపాటు వంద లోపు 14 ర్యాంకులు సాధించారు.జీవ శాస్త్ర విభాగంలో 19 వ ర్యాంకు, బౌతిక శాస్త్ర విభాగంలో వంద లోపు 5 ర్యాంకులు సాధించారు. సైకాలజీ విభాగంలో 41 వ ర్యాంకు , రసాయన శాస్త్ర విభాగంలో వంద లోపు 7 ర్యాంకులను, ఇంగ్లీష్ విభాగంలో వందలోపు మూడు ర్యాంకులను, ఆదిత్య విద్యార్థులు కైవసం చేసుకున్నారు.

ఈ సందర్భంగా ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డా. ఎన్. శేషారెడ్డి టాప్ ర్యాంకులు సాధించిన విద్యార్థులను, విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన అధ్యాపకులను, ప్రిన్సిపాల్స్ ను అభినందించారు.

ఈ సందర్భంగా డైరెక్టర్ డా. బి.ఇ.వి.ఎల్. నాయుడు ర్యాంకర్లను అభినందించి మాట్లాడుతూ క్యాంపస్ ఇంటర్వ్యూలలో ఉద్యోగాలు సాధించడమే కాకుండా, ఏపీ పీజి ప్రవేశ పరీక్షలలో ఉత్తమ ర్యాంకులు సాధించి అగ్రగామిగా నిలిచారని అన్నారు. గణిత శాస్త్రంలో స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించిన

ఎం లక్ష్మీ తేజస్విని, కంప్యూటర్ సైన్స్ విభాగంలో స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించిన కేదారి శ్రీ సాయి వినయ్ ను మరియు టాప్ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఆదిత్య డిగ్రీ కళాశాలల సెక్రటరీ డా. ఎన్. సుగుణా రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సి సత్యనారాయణ, క్యాంపస్ ఇంచార్జ్ ఎన్ మూర్తి, శాఖధిపతులు వి ఎస్ ఎన్ కుమార్, సంతోష్ భాష్యం,యు మల్లికార్జున రావు,జీ విజయలక్ష్మి తదితర శాఖాధిపతులు అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఉభయ గోదావరి జిల్లాల్లో సార్వా సాగుకు అనువైన వరి రకాలు



**పెద్దాపురం, పెన్ పవర్, జూలై 2:** ఉభయ గోదావరి జిల్లాలైన తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు, కాకినాడ, కోనసీమ, ఏలూరు జిల్లాలలో స్వర్ణ, ఎం టి యు 1318, పిఎల్ఏ 1100, సంపద, స్వర్ణ వంటి రకాలను సార్వా కాలంలో రైతులు సాగు చేస్తున్నారు. వీటికి ప్రత్యామ్నాయంగా సాగు చేయదగ్గ రకాలు, వాటి గుణగణాల గురించి, తూర్పు గోదావరి జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ చల్లా వెంకట నరసింహారావు తెలియజేశారు.

1) శ్రావణి ( ఎం.టి.యు 1239) : సార్వాలో ఎం.టి.యు 1318, 2) స్వర్ణ, ఎం.టి.యు 1064, ఎం.టి.యు 1061, సంపద, స్వర్ణ రకాలకు ప్రత్యామ్నాయంగా సాగుచేయదగ్గ తెలుపు గింజ రకము. 140 రోజుల పంటకాలం కలిగి ఉంటుంది. కాండం ధృడంగా ఉండి చేను పడిపోదు. రెండు వారాల నిద్రావస్థ ఉండటం వల్ల అధిక వర్షాల సమయంలో గింజ మొలకెత్తదు. దోమపోటు, ఎండాకు తెగుళ్ళను తట్టుకుంటుంది. సగటు దిగుబడి హెక్టారుకు 7.0 టన్నులు

2) చంద్ర (ఎం.టి.యు – 1153) : ఉభయ గోదావరి జల్లాల్లో ముంపు వల్ల సార్వా ఆలస్యమయ్యే ప్రాంతాలలో సాగుచేయడానికి అనువైన ఎం.టి.యు 1010 ప్రత్యామ్నాయంగా సాగు చేయదగ్గ స్వల్పకాలిక రకము. పంటకాలం 115 రోజులు. గింజ పొడవుగా, లావుగా ఉంటుంది. బియ్యం పొట్ట తెలుపు లేకుండా పారదర్శకంగా ఉండి, గింజ రాలిక తక్కువగా ఉంటుంది. సగటు దిగుబడి హెక్టారుకు 7.5 టన్నులు. దోమపోటు, అగ్గి తెగులును తట్టుకుంటుంది.

3) ఎం.టి.యు. రైస్ 1273: ఉభయగోదావరి జిల్లాల్లో రైతులు సాగుచేస్తున్న పి.ఆర్ 126, ఎస్.ఎల్ 10, ఎం.టి.యు 1064, %చీశీ%.3.000 1010 రకాలకు ప్రత్యామ్నాయమైన, 6.66 మి.మీ గింజ పొడవు కలిగి, కాకినాడ పోర్ట్ ద్వారా ఆఫ్రికా దేశాలకు ఎగుమతి చేయడానికి అనువైన రకము. 120 రోజుల కాల పరిమితి కలిగి చేను పడిపోదు. బియ్యం పారదర్శకంగా ఉండి, గింజ రాలిక తక్కువగా ఉంటుంది. అగ్గి తెగులును కొంతవరకు తట్టుకుంటుంది. సగటున హెక్టారుకు 7.0 నుంచి 7.5 టన్నులు దిగుబడి ఇచ్చే రకము.

4) ఎం.టి.యు రైస్ 1232 : అధిక దిగుబడినిచ్చే శాఖీయ దశలో నాటిన 15 రోజుల నుంచి పిలకలు కట్టే దశవరకు సుమారు 15 రోజుల పాటు ముంపును తట్టుకునే రకము. పంటకాలం 135 – 140 రోజులు. దోమపోటు, అగ్గితెగులు, మాగుడు తెగుళ్ళను కొంతవరకు తట్టుకుంటుంది. సగటున దిగుబడి హెక్టారుకు 6.0 నుంచి 6.5 టన్నులు. పైన ఉదహరించిన రకాల బ్రీడర్ విత్తనం మార్టేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానంలో అందుబాటులో ఉంది. 30 కిలోల విత్తన సంచి ధర రూ.2,334/–. విత్తనం కావలసిన రైతులు పనిదినాల్లో ఉదయం. 9 గంటల నుంచి 4 గంటల వరకు కార్యాలయంలో సంప్రదించాలి. లేదా డాక్టర్ ఎం.వి. కృష్ణాజీ, ప్రధాన శాస్త్రవేత్త (విస్తరణ) అధికారి ఫోన్ : 9848141939 నంబర్ లో సంప్రదించగలరు.

# చిన్న బాబుకు పెద్ద కష్టం



**తాళ్ళపూడి, పెన్ పవర్, జులై 2:** అన్నదేవరపేట గ్రామానికి చెందిన జనసేన పార్టీ సీనియర్ నాయకులు మేణ్ణి సత్యనారాయణ, సుబ్బలక్ష్మి దంపతుల 11 సంవత్సరాల కుమారుడు బన్నీ కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ సందర్భంగా జనసేన పార్టీ తాళ్ళపూడి మండల అధ్యక్షులు గంటా కృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ విషయం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. పార్టీ తరపున మీ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కొవ్వూరు మండల అధ్యక్షులు సుంకర సత్తిబాబు, చీర్ల సూర్యచంద్రరావు, అయితం మణికంఠ, తిరుమలశెట్టి రామమూర్తి, బరిగంటి శ్రీను, దూసనపూడి రామాంజనేయులు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## తెలుగుదేశం నాయకుల ఆనంద సంబరాలు







**ఆత్రేయపురం పెన్ పవర్ జూలై 2:** తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ఇచ్చిన మాట తప్పకుండా తెలుగుదేశం జనసేన బిజెపి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 3 వేల నుండి 4 వేల వరకు పింఛన్లు పెంచుతాను అన్న నిర్ణయానికి కట్టుబడి ఏప్రిల్, మే,జూన్, 3000 కలిపి పెంచిన 4000 తో పెన్షన్ దారులకు జులై 1 న 7000 రూ,ఇవ్వడం తో వృద్ధులు వితంతువులు వికలాంగుల ముఖంలో ఆనందాన్ని పంచుకున్న తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం వెలిచేరు గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్) గ్రామ నాయకులు మిద్దె శ్రీరామ్మూర్తి పాపారావు అయినం నాగరాజు,నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి ఆనందోత్సవాలు పంచుకున్నారు. అనంతరం కేకులు కట్ చేసి నాయకులు కార్యకర్తలకు అందజేశారు.

## హాస్టల్ విద్యార్థుల బస్సు పాసులకు రూ.10 వేలు అందజేత.




**ఆలమూరు,పెన్ పవర్, జూలై 02:** ఆలమూరు బోని చెరువు సమీపంలో ఉన్న ప్రభుత్వ బాలుర వసతి గృహంలో ఉంటూ కొత్తూరు సెంటర్లో ఉన్న ఆలమూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న సుమారు 40 మంది విద్యార్థుల బస్సు పాస్ లకు అవసరమైన పదివేల రూపాయలను మంగళవారం గుమ్మిలేరు సర్పంచ్ గుణ్ణం రాంబాబు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ వివి రమణమూర్తికి అందజేశారు.

## డంపింగ్ యార్డ్ సందర్శించిన కమిషనర్



**కాకినాడ. పెన్ పవర్ జులై 2 :** కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జే. వెంకటరావు మంగళవారం డంపింగ్ యార్డ్ ను సందర్శించారు. ఎంహెచ్ఓ డాక్టర్ పృధ్వి చరణ్, ఇతర అధికారులు, సిబ్బందితో కలిసి ఆ ప్రాంతానికి వెళ్లిన కమిషనర్ అక్కడి సమస్యలపై అధికారులతో చర్చించారు. ప్రధానంగా డంపింగ్ యార్డ్ నుంచి రైల్వే గేట్ వరకు రహదారిని పునరుద్ధరించాలానే ప్రతిపాదనకు సంబంధించి పనుల ప్రగతిని పరిశీలించారు. రానున్న నాలుగైదు రోజుల్లో రహదారి అభివృద్ధి పనుల ప్రక్రియను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారుల ఆదేశించారు. కాగా డంపింగ్ యార్డ్ వద్ద హూపర్ టిప్పర్, ఇతర వాహనాలు లోపలకు వెళ్లేందుకు ఎదురవుతున్న ఇబ్బందులను కమిషనర్ పరిశీలించారు. బురదమయంగా ఉన్న ఆ ప్రాంతాన్ని పరిశుభ్రం చేసి వాహనాల రాకపోకలకు అనువుగా ఉండేలా తీర్చిదిద్దాలని ఆదేశించారు.అలాగే ఘన, వ్యర్థ పదార్థాల నిర్వహణా కేంద్రాన్ని సందర్శించారు. తడి పొడి చెత్తను వేరు చేసి ఎరువుగా తయారు చేసే ప్రక్రియను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. రాజా రామ్మోహన్ నగర్ ప్రాంతంలో జరుగుతున్న పూడికతీత పనులను కూడా కమిషనర్ పర్యవేక్షించారు. పనులు మరింత వేగవంతం చేసి వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కమిషనర్ వెంట ఏఈ వై. నాగేశ్వరరావు, శానిటరీ సూపర్వైజర్ రాంబాబు, శానిటరీ ఇన్స్పెక్టర్ లాజర్, ఇతర అధికారులు సిబ్బంది ఉన్నారు.

# ఆర్టీసీ ని కాపాడుకోండి అన్ని యూనియన్లు ఏకమవ్వండి


## ఎమ్మెల్యే బొలిశెట్టి పిలుపు

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జులై 2:** ఆర్టీసీ ని రక్షించుకోవడానికి అన్ని యూనియన్లు ఏకమవ్వాలని తాడేపల్లిగూడెం ఎంఎల్ఏ బొలిశెట్టి శ్రీనివాస్ మంగళవారం రాత్రి ఏపీఎస్ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్ నిర్వహించిన అభినందన సభలో ఎమ్మెల్యే బొలిశెట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభకు యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ సూర్యచంద్రరావు అధ్యక్షత వహించారు ఇందులో రాష్ట్ర ఉపాధ్యక్షులు కే ఏవి శ్రీనివాసరాజు విజయవాడ జోన్ కార్యదర్శి ఏ రామారావు, బీసీ సంఘం నాయకుడు జికె.ఆనంద్ ఎన్ఎంయు కు చెందిన డ్రైవర్లు కండక్టర్లు గ్యారేజీ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే శ్రీనివాస్ మాట్లాడుతూ తన తండ్రి ఆర్టీసీ డ్రైవర్ అని తాను ఎమ్మెల్యేనని ఈ సమయంలో ఆయన మన మధ్య ఉంటే చాలా సంతోషించేవాడని భావోద్రేకానికి గురి అయ్యారు. ఆర్టీసీ ఆస్తులు గత ప్రభుత్వంలోని అమ్మకానికి లీజుకు అమ్మిసారని తెలిపారు. వీటికి తోడు ప్రస్తుత ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం హామీ ఇచ్చిందని ఈ విధంగా చేస్తే ఆర్టీసీ భవిష్యత్తు ఏంటని ప్రశ్నించారు. ప్రస్తుతం ఉన్న బస్సులు అతి తక్కువగా ఉన్నాయని వాటి మరమ్మతే ప్రశ్నార్ధకంగా ఉందని అన్నారు. దీనిపై ఆర్టిసి అన్ని యూనియన్లు కలిసి ఒక జేఏసీగా ఏర్పడి




రాష్ట్ర ముఖ్యమంత్రికి పూర్తి వివరాలతో వివరించాలని సూచించారు. దీనికి తాను కూడా సారధ్యం వహిస్తానని తెలిపారు.

## ఆసుపత్రికి వెళ్లి పించను అందజేత



**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 2 :** కూటమి ప్రభుత్వంలో పెంచిన పింఛన్లను ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయాలన్న ఆదేశాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి సైతం అక్కడికి వెళ్లి మరీ సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు పింఛన్లు అందజేస్తున్నారు. దీనిలో భాగంగా బలబద్రపురం గ్రామానికి చెందిన గుండు అమ్మాజీ, గుర్రప్పాలెంకు చెందిన మరియమ్మ జిఎస్ఎల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉండడంతో వారికి గుర్రప్పాలెం పంచాయితీ వెల్ఫేర్ అసిస్టెంట్ మొల్లు వీరబాబు, వీఆర్వో అప్పారావు ఆసుపత్రికి వెళ్లి పింఛను అందజేయడం జరిగింది. దీంతో పింఛనుదారులు ఆనందం వ్యక్తం చేశారు.

## కిర్లంపూడిలో కళాజాత మరియు అతిసార పై అవగాహన

- బాలల రక్షణ పై ప్రత్యేక అవగాహన





**కిర్లంపూడి, పెన్ పవర్, జూలై 2 :** మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం వారు సంయుక్త ఆధ్వర్యంలో శ్రీయుత జిల్లా కలెక్టర్ మరియు, జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖా అధికారిణి ఆదేశాలు మేరకు కిర్లంపూడి గ్రామంలో బాల్యవివాహాలు మరియు అతిసారం పై గ్రామ ప్రజలకు కళాజాత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఐసిడీస్ ప్రాజెక్ట్ జగ్గంపేట సి డి పి వో యమ్. పూర్ణిమ, మండల విద్యాశాఖ అధికారి జోసఫ్, చిన్న విచ్చేసారు.ఆమె మాట్లాడుతూ బాలికలను చదివిద్దాం అనే విషయాన్ని ప్రతిఒక్కరూ గుర్తించుకోవలని చెప్పారు, ముఖ్యంగా తల్లిదండ్రులు బాలలపై ప్రత్యేక శ్రద్ధ కనపరచాలని , వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని సూసించారు. తరువాత కళాజాత వారు చక్కని నాట్య రూపంలో ప్రజలకు అర్థమయ్యేలా బాల్య వివాహల పై అవగాహన కల్పించారు. చిన్న తనంలో బాల్య వివాహాలు చేయకూడదని ,బాల్య వివాహం అంటే అమ్మాయికి 18 సంవత్సరాలు నిండకుండా బాల్య వివాహం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పొక్సో చట్టం ప్రకారం అబ్బాయి మీద చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. చిన్న తనంలో బాల్య వివాహాలు చేయడం ద్వారా అనేక సమస్యలు సంభావిస్తాయని ముఖ్యంగా బాలికలు లైంగిక దోపిడీకి గురవ్వడం, చిన్న తనంలో గర్భం దాల్చడం, గర్భ స్రవలు అవ్వడం, మాతా శిశు మరణాలు సంభవించడం, జన్మించే శిశువు అంగ వైకల్యంతో పుట్టడం, రక్త హీనత వంటి సమస్యలు ఎదురవుతాయ్యని తెలియ పరచడం జరిగింది.

ముఖ్యంగా అతిసారం వంటి వ్యాధులు బారిన పడకుండ పరిసరాల పరిశుభ్రత పాటించాలని తరచూ చేతులు శుభ్రంగా కదులుతూ వుండాలి అని కాచి చల్లార్చే నీరు మాత్రమే తాగడానికి ఉపయోగించుకుని తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలియజేసారు.ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ ఉచిత సర్వీస్ నెంబర్ 1098 లేదా పోలిస్ 100 కి ఫోన్ చేసి సమాచారం తెలియజేయాలి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి. దుర్గా రాణి, ఐ సి డి యస్ సూపర్ వైజర్ బూసమ్మ, జి సునీత , వైద్య సిబ్బంది అంగన్వాడీ సిబ్బంది, %ూచీవీ% లు , ఆశా వర్కర్లు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలలో వనమహోత్సవ వారోత్సవాలు



**గండేపల్లి, పెన్ పవర్, జూలై 2 :** మండలం సూరంపాలెం ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలలో వనమహో త్సవ వారోత్సవాలు లో భాగంగా కళాశాల ఆవరణలో గల మొక్కల సస్యరక్షణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమం లో భాగంగా ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు కళాశాల పరిసర ప్రాంతాలలో మొక్కలు నాటడం మరియు ఉన్న మొక్కలను శుభ్రపరచటం, పాదులు కట్టడం వంటి పనులను చేపట్టారు.

ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన ఈ కార్యకలాపాన్ని గురించి కళాశాల ప్రిన్సిపాల్ విలాస్ అనిల్ చవాన్ అభినందించారు. ఈ కార్యక్రమం లో కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ బి కె విద్యాసాగర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

పి హెచ్ సి వైద్యాధికారిణి డాక్టర్ భావన



**గంగవరం ,పెన్ పవర్, జూలై 2:** వర్షాకాలం నేపథ్యంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని గంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ భావన సూచించారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డెంగ్యూ నిర్మూలన మహోత్సవం ర్యాలీని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలందరూ పరిశుభ్రత పాటించాలన్నారు. తప్పకుండా హ్యాండ్ వాష్ చేసుకోవాలని, మరుగుదొడ్లు వాడాలని సూచించారు. అలాగే ఫ్రిడ్జ్ ల నుండి నిలవనీటిని తీసివేయడంతో పాటు ఇళ్ల పరిసరాల్లో మురికి నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వైద్య సిబ్బందితో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించి, డెంగ్యూ నిర్మూలనకు తీసుకోవాల్సిన జాగ్రత్తల వివరాలను నినాదాల రూపంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ సూరిబాబు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## స్టాప్ డయేరియా

**రంగంపేట,పెన్ పవర్, జులై 02:** మండలంలోని వడిశలేరు గ్రామంలో స్టాప్ డయేరియా కార్యక్రమాన్ని జిల్లా ప్రధాన కార్యదర్శి ఆళ్ళ గోవిందు ప్రారంభించారు. మంగళవారం గ్రామ సచివాలయంలో పలువురికి అతిసార వ్యాధి వ్యాపించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం వృద్ధులకు ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. గ్రామంలో శివాలయం వద్ద శుభ్రం చేయించారు.గ్రామం అంతట పారిశుధ్య పనులను చేపట్టాలని పంచాయతీ సిబ్బందికి అయన సూచించారు.సుభద్రంపేట గ్రామంలో ఎంపీపీ స్కూల్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రాజు ఆధ్వర్యంలో స్టాఫ్



డయేరియా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండల బిజెపి అధ్యక్షుడు ఎం. సాయిరాం,జిల్లా నాయకులు రామచంద్ర రావు పాల్గొని డయేరియా రాకుండా ఏ విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థిని,విద్యార్థులు పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు.

## జిల్లా కి రెండవ కలెక్టర్గా రావిరాల మహేష్ కుమార్.



**అమలాపురం, పెన్ పవర్,స్టాఫ్ రిపోర్టర్, జూలై 2:** నూతనంగా ఏర్పడినటువంటి అంబేద్కర్ కోనసీమ జిల్లా కి రెండవ,కలెక్టర్ గా రావిరాల మహేష్ కుమార్ ను ఏపీ ప్రభుత్వం నియమించింది ఈయన 2016 లో ఆల్ ఇండియా లో 189వ ర్యాంకుతో అత్యుత్తమ ఐఏఎస్ అధికారిగా గుర్తింపు పొందారు ఈయన రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్ గా ,విజయనగరం జాయింట్ కలెక్టర్ గా ,కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గా ,పని చేశారు ఆంధ్రప్రదేశ్, సోషల్ వెల్ఫేర్ ,రెసిడెన్షియల్



ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ సెక్రటరీగా కూడా పనిచేసి బదిలీపై అంబేద్కర్ కోనసీమ జిల్లాకు రెండవ జిల్లా కలెక్టర్గా నియమించడం జరిగింది ఆంధ్రప్రదేశ్ క్యాడర్ కు చెందిన రావిరాల మహేష్ కుమార్ రాష్ట్రంలో వివిధ చోట్ల విధులు నిర్వహించారు నూతనంగా ఏర్పడి ప్రతిష్టాత్మక జిల్లాగా పేరుగాంచిన అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్గా మహేష్ కుమార్ నియమితులయ్యా రు

## కూటమి కార్యకర్తలకు నాపై ఉన్న అభిమానం వెలకట్టలేనిది....



ఎమ్మెల్యే నల్లమిల్లికి మొక్కుబడులు తీర్చుతున్న క్యాడర్....



**అనపర్తి,పెన్ పవర్,జూలై 2.** ఎన్నికలలో అభ్యర్థితో పై ఏర్పడిన సందిగ్ధత, గెలుపును కోరుకుంటూ అభిమానులు కార్యకర్తలు శ్రేయోభిలాషులకు

ఉన్న అభిమానం వెలకట్టలేనిదని వారందరికీ నేను నా కుటుంబం రుణపడి ఉంటామని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. అనపర్తి లో రామ కృష్ణారెడ్డి గెలుపును కోరుతూ కార్యకర్తలు విష్ణాలయం శివాలయం ఆంజనేయస్వామి ఆలయం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాలలో ముక్కుకున్న పలు రకాల మొక్కులను ఎమ్మెల్యే దంపతసమానుడై మొక్కుబడులను తీర్చుకున్నారు. ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు అహర్నిశలు కష్టపడటంతో పాటు భగవంతుడిపై కూడా భారం వేసి తాను గెలవాలని ఆహారహం శ్రమించారన్నారు. సుశిక్షితులైన సైనికుల వలె తన కార్యకర్తలు తనను వెన్నంటి కాపాడారని గెలుపుకు మార్గం సుగమం చేశారని వారికే కష్టం వచ్చినా తాను ముందుండి వారిని రక్షించుకుంటానని చెప్పారు ఆ భగవంతుడు వారికి కూడా మంచి జరిగేలా ఆశీర్వదిస్తారని ఆయన ఆకాంక్షించారు. విష్ణు ఆలయంలో సత్యనారాయణ స్వామి వ్రత సంకల్పం కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే శివాలయంలో, ఆంజనేయ స్వామి ఆలయంలో

ప్రత్యేక పూజలు రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు నిర్వహించారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో రామకృష్ణారెడ్డికి పట్టికబెల్లంతో తులాభారం నిర్వహించారు. కార్యక్రమంలో సిరిసిపల్లి నాగేశ్వరరావు, తమలంపూడి సుధాకర్ రెడ్డి, కర్రి శేషారత్నం, దత్తుడు శ్రీను కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేపటి బంద్ విజయవంతం చేయాలి



**గండేపల్లి, పెన్ పవర్, జూలై 2 :** జూలై 4వ తేదీన దేశవ్యాప్తంగా విద్యార్థి సంఘాలు( ఎస్ఎఫ్ఐ, పిడిఎస్.యు(వి), పి.డి.ఎస్.యు, ఏఐఎస్ఎఫ్) తలపెట్టిన బంద్ ను జయప్రదం చేయాలని మంగళవారం గండేపల్లి మండల విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పిడి యస్ యు విజృంభన జిల్లా ప్రధాన కార్యదర్శి కడితి సతీష్ మాట్లాడుతూ నీట్, నెట్ పరీక్షలు రాసి నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలన్నారు. అలాగే ఎన్ టి ఏ ను రద్దుచేసి కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలన్నారు. దేశవ్యాప్త పాఠశాలలు మూసివేతను ఆపాలని, విభజన చట్టంలో ఏపీకి కేంద్రం ఇస్తానన్న 11 జాతీయ విద్యా సంస్థలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థి సంఘాలు చేపట్టిన బంద్ ను ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంస్థలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు (వి) నాయకులు శ్రీకాంత్ పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com